RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 10 | సంచిక : 158 | గుంటూరు | మంగళవారం, నవంబర్ 19, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12



## మణిపూర్‌కు మరో 50 సీఆర్‌పీఎఫ్ కంపెనీలు

- ఈశాన్య రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్తతలు
- రాష్ట్రంలో భద్రతను మరింత పటిష్టం చేయాలని హోం శాఖ నిర్ణయం
- శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసు అధికారులకు ఆదేశాలు
- మణిపూర్‌కు అదనంగా 50 కంపెనీల సీఆర్‌పీఎఫ్ బలగాలను పంపించాలని కేంద్రం నిర్ణయం

# ఇదేం పద్ధతి

- అయ్యన్న పాత్రుడు సీరియస్
- తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోండి
- అయ్యన్నపాత్రుడు ఆదేశం
- జగనన్న కాలనీలపై అసెంబ్లీలో చర్చ
- అధికారులు ఇస్తున్న నివేదికలకు, వాస్తవాలకు మధ్య తేడా ఉందన్న అయ్యన్న
- జగనన్న కాలనీలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ఆదేశం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతోంది. అయితే సభలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు సీరియస్ కామెంట్స్ చేశారు. జగనన్న కాలనీల్లో పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు. అధికారుల నివేదికలకు వాస్తవ పరిస్థితులకు చాలా తేడా ఉందని అన్నారు. తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ ఆదేశించారు. ఒక అధికారిపై చర్యలు చేపడితే మిగిలిన అధికారులు ఇలా చేయరని.. అధికారులు ఇలాంటి పద్ధతులు వెంటనే మానుకోవాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు హెచ్చరించారు. అధికారులు ఇస్తున్న నివేదికలకు, వాస్తవ పరిస్థితులకు మధ్య చాలా తేడా ఉందని ఆయన అన్నారు. తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక అధికారిపై చర్యలు తీసుకుంటే మిగిలిన అధికారులు అలా చేయరని అన్నారు.



## వైసీపీ ప్రభుత్వ పాలనలో చాలా లోపాలున్నాయి

- మహిళల అత్యాచారాలపై అసెంబ్లీలో వాడివేడి చర్చ..
- వైసీపీ ఎమ్మెల్సీలకు అనిత మాస్ వార్నింగ్
- మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయి
- కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చిన అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబ్ ఎందుకు నిర్మించలేదు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతోంది. అయితే శాసన మండలిలో మహిళల అత్యాచారాలపై వాడివేడి చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యుల మధ్య వాగ్వాదం మొదలైంది. ఈ విషయంపై హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ఏపీలో జగన్ ప్రభుత్వం కంటే ఈ ఐదు నెలల్ కూటమి ప్రభుత్వంలో క్రైమ్ రేటు చాలా తగ్గిందని మంత్రి అనిత స్పష్టం చేశారు. మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రశ్నించారు. దిశ చట్టం తీసుకొస్తారా, దిశ యాప్



## మూడు గంటల్లోగా శ్రీవారి దర్శనం

- సర్వదర్శనం భక్తులకు ఇకపై 2 నుంచి 3 గంటల్లో దర్శనం
- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- తిరుమలలో నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం
- తిరుమలలో ఇకపై రాజకీయాలు మాట్లాడకుండా చర్యలు
- శ్రీవాణి ట్రస్టు పేరు రద్దు
- పర్యాటక శాఖ ద్వారా ఇచ్చే దర్శన టికెట్లు రద్దు
- టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను ప్రభుత్వానికి అప్పగింత
- తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్ణయాలు

**తిరుమల**

నేడు తిరుమల అన్నమయ్య భవన్‌లో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం ముగిసిన అనంతరం బీఆర్ నాయుడు తాము తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.

## ఏడు బిల్లులకు ఆమోదముద్ర వేసిన ఏపీ అసెంబ్లీ

- ఏపీ మున్సిపల్ సవరణ బిల్లుకు ఆమోదం
- పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం
- ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లుకు ఆమోదం
- ఏడు బిల్లులకు శాసనసభ ఆమోదం
- ఎంతమంది పిల్లలున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ బిల్లు ఆమోదం



# వారిని కోల్పోవడం చాలా బాధాకరం

- పవన్ కల్యాణ్ భావోద్వేగ పోస్ట్
- పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో హిందువుల దుస్థితి గురించి ఇలాంటి వార్తలు చూసిన ప్రతిసారీ నాకు చాలా బాధ కలుగుతుంది
- హేమ, వెంటిల ఆత్మహత్యల ఘటన నన్ను కలచి వేసింది
- పాకిస్థాన్‌లో మైనారిటీలైన హిందువులు అత్యంత దుర్భర పరిస్థితుల్లో కాలం గడుపుతున్నారు
- హిందూ బాలికలకు కనీస రక్షణ కరువైంది



**అమరావతి**

పాకిస్థాన్‌లో హిందూ మహిళల ఆత్మహత్యల ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ ట్విట్టర్(ఎక్స్)లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భావోద్వేగంతో పోస్ట్ చేశారు. "పాకిస్థాన్‌లో హిందూ సోదరీమణులు ఇలాంటి దారుణాలకు పాల్పడి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరం. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో హిందువుల దుస్థితి గురించి ఇలాంటి వార్తలు చూసిన ప్రతిసారీ నాకు చాలా బాధ కలుగుతుంది. హేమ, వెంటిల ఆత్మహత్యల ఘటన నన్ను కలచి వేసింది" అని పవన్ కల్యాణ్ భావోద్వేగం వ్యక్తం చేశారు.

**అత్యంత దుర్భర పరిస్థితుల్లో..**

కాగా.. పాకిస్థాన్‌లో మైనారిటీలైన హిందువులు అత్యంత దుర్భర పరిస్థితుల్లో కాలం గడుపుతున్నారు. హిందూ బాలికలకు కనీస రక్షణ కరువైంది. 15 రోజుల్లో నలుగురు

## నెలన్నరలో 2,234 ఓవరేజ్ వాహనాలు సీజ్

- నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధిలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం
- గత కొద్ది రోజులుగా ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో గ్రేడెడ్ రెస్పాన్ యాక్షన్ ప్లాన్
- మూడు, నాల్గో దశలను ప్రభుత్వం అమలు
- ఓవరేజ్ వాహనాల్లో పదేళ్లకుపైగా 260 డీజిల్ ఫోర్ వీలర్లు ఉన్నాయి



## దేశంలోనే మహారాష్ట్ర ధనిక రాష్ట్రం

- రాష్ట్రాల జీఎస్ డీపీని లెక్కగట్టిన కేంద్ర ప్రభుత్వం
- అత్యధిక స్థూల జాతీయోత్పత్తితో టాప్‌లో ఉన్న మహారాష్ట్ర
- చివరి నుంచి రెండు వరుసలో తెలుగు రాష్ట్రాలు
- ఇటీవల గణాంకాలు విడుదల చేసిన ప్రధాన మంత్రి ఆర్థిక

# సంపాదకీయం

## ఇద్దరూ సమాజంలో సమానులే

అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 19 న అంతర్జాతీయా స్థాయిలో జరుపబడే ఉత్సవం. ఇది ఐక్య రాజ్య సమితి ఆమోదంతో మొదటగా ట్రినిడాడ్ , టొబాగోలో 1999 లో మొదట ప్రారంభించబడి, 70కి పైగా దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపు కొంటు న్నాయి. 1960 ల నుండే రష్యాలో పురుషుల దినోత్సవ ప్రతిపాదన ఉంది. 60వ దశకం నుండి 90వ దశకం వరకూ అసమానత పై అనేక చర్చలు చోటు చేసుకున్నాయి. పాశ్చాత్య దేశాలలో పురుషులు, వారి హక్కులు, అవసరాలు, ఆరోగ్యం, సుఖ సంతోషాల గురించిన ఆలోచన తొంభయవ దశకంలోనే ప్రారంభమైనది. స్త్రీ ఆకాంక్షల ప్రకారం పురుషులు రెక్కలు ముక్కలు చేసు కొంటున్ననూ వారి కృషిని గుర్తించటానికి ఒక్క రోజు కూడా లేదు అని, అప్పటికే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుప బడుతుండటం పితృ దినోత్సవం జరుపుబడు తున్ననూ, పురుషుల కంటూ ఒక దినోత్సవం లేకపోవటం, ఈ దినోత్సవ ఆలోచనకు దారి తీశాయి. 7 ఫిబ్రవరి 1992న ఇదే ఆలోచనను అమలులోకి తెచ్చారు. పురుషులే కాక స్త్రీలు సైతం ఒక చిన్న సమూహంగా ఏర్పడి మొట్ట మొదటి అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని జరిపారు. 1991-92 సమయంలో థామస్ అంతర్జాతీయ పురుషుల దినోత్సవం పై ఒక పుస్తకాన్ని కూడా రచించారు. 1994లో మాల్టాలో 7 ఫిబ్రవరిలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవం తొలిసారిగా నిర్వహించ బడింది. వైవాహిక జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటూన్న పురుష లెవరూ విదేశాలకు వెళ్ళకుండా అక్కడి చట్టాలుండేవి. కోర్టులో కేసులు విచారణ దశలో ఉన్ననూ, భర్తను కారాగారంలోనే ఉంచేవారు. అతి సుదీర్ఘంగా ఈ దినోత్సవాన్ని జరుపుతూ వస్తోన్న దేశాలలో మాల్టానే మొదట నిలచింది. 2009 లో అక్కడి పురుషుల హక్కుల సంఘాలు మిగతా దేశాలోలాగానే 19 నవంబరుకు ఈ దినోత్సవాన్ని మార్చటానికి ఏకగ్రీవంగా అంగీకరించాయి. తర్వాత ట్రినిడాడ్ , టొబాగో, జమైకా, హంగేరి, కెనడా, ఇటలీ, క్యూబా,ఆస్ట్రేలియా, చైనా, హాంగ్‌కాంగ్, డెన్మార్క్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఫ్రాన్స్, పాకిస్తాన్, గ్రెనడా ఆంటిగ్వా , బార్బుడా, సెయింటి కిట్స్ , కివిస్ లలో మొదటి అంతర్జాతీయ పురుషుల దినోత్సవం జరుప బడింది. ప్రస్తుతం అధిక సంఖ్యాక దేశాలు పాటిస్తున్నాయి. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం చరిత్ర, ప్రత్యేకించి బాలురు/పురుషులు ఎదుర్కొనే సమస్యలను అధిగమిస్తూ, వారి అనుభవాలను పంచుకొంటూ, ప్రాముఖ్యతను వివరిస్తూ వస్తోన్నది. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం జరుపటం నేపథ్యంలో గల ప్రాథమిక లక్ష్యాలు..సంఘానికి, వర్గానికి, కుటుంబానికి, వైవాహిక వ్యవస్థకు, శిశు సంరక్షణకు , పర్యావరణకు పురుషులు ఒనగూర్చిన ప్రయోజనాలను గుర్తించటం, పురుషుల సాంఘిక, భావోద్వేగ, శారీరక , ఆధ్యాత్మిక ఆరోగ్యంపై దృష్టి సారించటంబీ సాంఘిక సేవలలో, విలువలలో, అంచనాలలో , చట్టాలలో పురుషులు ఎదుర్కొంటూన్న వివక్షను చాటటం, స్త్రీ-పురుషుల మధ్యన సఖ్యత, సరైన సంబంధాలను నెలకొల్పటం, లింగ సమానత్వాన్ని వ్యాపింప జేయటం, సంఘంలో పురుషులు/బాలురు ఎదుర్కొనే వివక్షను పురుష జాతికి...సంఘం పట్ల, కుటుంబం పట్ల, వివాహం పట్ల, శిశు సంరక్షణ పట్ల గల సత్సం కల్పము, ఆయా దిశలలో పురుష జాతి సల్పే కృషి, వీటి వలన పురుష జాతికి కలిగే సాధక బాధకాలను విశదీకరించే సందర్భమే అంతర్జాతీయ పురుషుల దినోత్సవము. స్థూలంగా ఈ దినోత్సవం యొక్క విశాల , అంతిమ ధ్యేయం ప్రాథమిక మానవీయ విలువలను పెంపొందించటం. నిరాధార వరకట్న వేధింపు, గృహ హింస వ్యాజ్యాలతో పురుషుల వ్యక్తిగత, వృత్తి సంబంధిత, వైవాహిక జీవితం చిన్నాభిన్న కావటంబీ ఏ నేరము చేయకనే పురుషులు, వారు తోబుట్టువులు, వృద్ధ తల్లిదండ్రులు జైలుపాలు కావటంబీ సంఘం, వ్యవస్థ, చట్టాలు, ప్రసార మాధ్యమాలు, స్త్రీ వాదులు, స్త్రీ వాద సంస్థలు, తల్లి, ఆడ పడుచు స్థానాలలో ఉన్న స్త్రీలను విస్మరించి కేవలం భార్య స్థానంలో ఉన్న స్త్రీలను మాత్రమే స్త్రీలుగా పరిగణించటంతో ఈ వైఖరిని ఖండిస్తూ, ఈ దృక్పథంలో మార్పును ఆశిస్తూ భారతీయ స్త్రీలు సైతం అంతర్జాతీయ పురుషుల దినోత్సవంలో పాలుపంచుకోవటం ప్రారంభించారు. చట్టపరమైన తీవ్రవాదాన్ని ఆపమని, అకారణంగా బనాయించబడే 498ఏ/గృహహింస వ్యాజ్యాలకు అడ్డుకట్ట వేయమని అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా 2007 లో కలకత్తా నగరంలో భారతీయ మహిళలు ప్లేకార్డులు ప్రదర్శిస్తూ కవాతును నిర్వ హించారు. అలాగే పురుష హక్కుల సంస్థ సేవ్ ఇండియన్ ఫ్యామిలీ అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని జరపటానికి పిలుపు నిచ్చింది. పురుషులకు కూడా సంక్షేమ శాఖ నెలకొల్పాలన్నది సంస్థ ప్రధాన డిమాండు. భారత దేశంలో పన్ను కట్టేవారిలో 82% శాతం పురుషులేనని, కానీ గడచిన 60 సంవత్సరాలలో పురుషుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా వెచ్చించ బడలేదని పేర్కొన్నారు. వివక్ష లేని గృహహింస చట్టాలు కావాలని, పురుషుల సమస్యలు పరిగణలోకి తీసుకోవాలని ఈ దినోత్సవాన్ని ఇతర పురుషుల హక్కుల సంస్థలు సమర్థించాయి. నిత్యజీవితంలో పురుషుడు ఎన్నో కష్టాలను పడుతుంటాడని అతనికి ఇది కేవలం ఒక చిన్ని కృతజ్ఞత తెలిపే సందర్భంగా సంఘాలు పేర్కొన్నాయి. తనకేం కావాలో, తనకు ఇష్టమైనదేదో, తన మనస్తత్వ మేమిటో తెలుసుకొనే లోపే పురుషుడు యాంత్రిక జీవితాన్ని అంది పుచ్చు కొంటాడని, పురుషుని త్యాగం అక్కడే మొదలవు తుందన్నాయి. స్త్రీ విమోచనకు కృషి చేసిన పురుషులను గుర్తు చేసుకొంటూ, వారు లేనిదే స్త్రీ జాతి ఈ రోజున ఇంత ముందుకు పోలేక పోయేదన్నాయి. పురుషులు కూడా మానవులేనని, ఒక స్త్రీకి ప్రేమాభి మానాలు ఎంత అవసరమో, పురుషుడికి కూడా అంతే అవసరం అని, సృష్టిలో స్త్రీ – పురుషులిరువురూ భాగస్థులేనని, పురుషులు గ్రహాంతర వాసుల నుండి రాలేదని అని వివరించాయి. ప్రస్తుత సాంఘిక దృక్పథంలో పురుషుడిని దురుసుగా ప్రవర్తించే ప్రతిబింబాలుగానే చూపటం జరుగుతోందని దీనిని మార్చ వలసిన అవసరం ఎంతైనా ఉ న్నదని ఈ దినోత్సవాన్ని జరిపే వారి అభిప్రాయం.

# పరిపాలనా దక్షురాలు ఇందిరా ప్రియదర్శిని



ఇందిరాగాంధీ ఈ పేరు వినగానే ... తెగింపు , ధైర్యం, ఆత్మ విశ్వాసం, సాధికారిక, పట్టుదల అన్నీ గుర్తుకు వస్తాయి. ఒక మహిళ అయి ఉండి ప్రఖ్యాతి గాంచిన మహానేతలతో పోటీ పడి భారత దేశాన్ని ఏకచక్రాధిపత్యంగా పాలించ గలిగిన రాజనీతిజ్ఞులు. ఎన్ని సంక్షోబాలు ఎదురైనా, బెణుకు అనేది లేకుండా , ధైర్యసాహసాలతో ప్రధాని హోదాలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకోని పరిపాలనలో చెరగని ముద్ర వేసుకున్న సాటిలేని మేటి. ఇందిరా ప్రియదర్శిని గాంధీ (నవంబర్ 19, 1917 %–% అక్టోబర్ 31, 1984) భారత దేశపు మొట్ట మొదటి, ఏకైక మహిళా ప్రధాన మంత్రి. ఆమె భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. జవహర్ లాల్ నెహ్రు మొదటి సారి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి సెక్రటరీగా జీతం లేకుండా పనిచేసింది. 1964 సంవత్స రములో తండ్రి మరణం తరువాత రాజ్యసభకు ఎన్నిక అయింది. లాల్ బహదూర్ శాస్త్రి మంత్రి మండలిలో ప్రసారశాఖ మంత్రిగా పని చేసింది. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధాన మంత్రిగా పనిచేసింది. 1917, నవంబర్ 19 తేదీన జవహర్ లాల్ నెహ్రూ, కమలా నెహ్రూల ఏకైక సంతానంగా జన్మించింది ఇందిరాగాంధీ. తాను ఆడుకునే ప్రతీ ఆటలో బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడే ఒక దేశభక్తురాలి గానే తనను ఊహించుకుంటూ ఆడుకొనేది. 18 సంవత్సరాల వయస్సులోనే ఆమె వానర సేనను నడిపి ఉద్యమాలలో అనుభవం సంపాదించింది. ఇందిర పూణే విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణు రాలయింది. విశ్వభారతి విశ్వ విద్యాలయంలో చదివింది. ఇంగ్లండు నందలి ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయం లోని సోమర్ విల్ కళాశాలలో చదివేటప్పుడు, స్వాతంత్ర్యం సంపాదించడంకోసం లండనులో స్థాపించ బడిన ఇండియాలీగ్ లో, 1930 లో చేరింది. 1936లో తల్లి కమలా నెహ్రూను కోల్పోయింది. 1938 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరింది. జర్నలిస్ట్ ఫిరోజ్ తో పరిచయము క్రమంగా పరిణ యానికి దారి తీసింది. నెహ్రు కాశ్మీరీ బ్రాహ్మణులు కావటం, ఫిరోజ్ పూర్వీకులు పర్షియా నుండి భారత దేశానికి వలస వచ్చి స్థిరపడిన పార్శీలు కావటంతో పెళ్లి చేయటానికి ఆ సమయంలో నెహ్రు ఒప్పుకోలేదు, ఆ తర్వాత నెహ్రును మహాత్మా గాంధీ ఒప్పించడంతో, 1942-03-26న ఇందిరా (25), ఫిరోజ్ (29)ల పెళ్లి చేసారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో జైలుకు వెళ్ళి 1943 మే 13 న విడుదలైంది. జైలులో ఉండగానే ఆమె ఒక మగ పిల్ల వాడికి తల్లి కాగా, ఆ బాలునికి రాజీవ్ అని పేరు పెట్టారు. రాజీవ్ గాంధీకి రెండు సంవత్సరాల వయసు ఉన్నప్పుడు, వారు లక్నో వెళ్లగా, అక్కడ నేషనల్ హెరాల్డు పత్రికా సంపాదకునిగా ఫిరోజ్ గాంధీ పనిచేసిన సమయంలో సంజయ్ గాంధీ జన్మించాడు. భర్తతో కలిసి అలహాబాదులో ఉంటున్న సమయంలో విభేదాలు రావడంతో అలహాబాదును వదలి ఢిల్లీ చేరి ఆమె తండ్రితో జీవించింది. 1951లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికలలో జవహర్ లాల్ నెహ్రూకు పోటీగా ఫిరోజ్ గాంధీ రాయ్‌బరేలీ నియోజక వర్గంలో పోటీ చేసినప్పుడూ ఇందిర తండ్రి తరఫున ప్రచారం చేసి , ఆ ఎన్నికల్లో తండ్రిని గెలిపించింది. ఖంగుమని మోగే కంఠస్వరం, సామాన్యులలో కలసిపోయే ఆమె స్వభావం ప్రజలను ఆకర్షించేవి. 1959 ఫిబ్రవరి 2 న భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమెను ఎన్నుకున్నారు. 1960 సెప్టెంబర్ 8న ఫిరోజ్ గాంధీ మరణించాడు. 1964 మే 27న జవహర్ లాల్ నెహ్రూ మరణిం చడంతో ఇందిర జీవితంలో పెనువిషాదం ఏర్పడింది. తండ్రి మరణానంతరం ఇందిర రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికై లాల్ బహదూర్ శాస్త్రి మంత్రివర్గంలో కేబినెట్ హోదా కలిగిన సమాచార, ప్రసార శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టింది. 1966 జనవరి 24న ఇందిర మొదటి సారిగా ప్రధానమంత్రి బాధ్యతలను స్వీకరించి దేశ మొట్ట మొదటి మహిళా ప్రధానమంత్రిగా సంచలనం సృష్టించింది. నేటివరకు కూడా మరో మహిళ ఆ స్థానాన్ని చేపట్టలేని రికార్డు అది. ఇందిర 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసింది. 1975-06-26 భారత ప్రధాని ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

1977-03-22 ఇందిరా గాంధీ భారత ప్రధాని పదవికి రాజీనామా చేశారు. 1977లో అత్యవసర పరిస్థితిని ఉపసంహరించి ఎన్నికలను ప్రకటించింది. అత్యవసర పరిస్థితి పరిణామం 1977 ఎన్నికలలో ఓటమి రూపంలో బయట పడింది. ఇందిర సొంత నియోజకవర్గ మైన రాయ్ బరేలీలో కూడా జనతా పార్టీకి చెందిన రాజ్ నారాయణ్ చేతిలో ఓడిపోయింది. 1977-10-03 ఇందిరా గాంధీని అరెస్టు చేశారు.

ఇది జాతీయ అసంతృప్తి, దేశ వ్యాప్తంగా నిరసనలకు దారి తీసింది. 1978లో ఇందిరా కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసి ఉప ఎన్నికలలో విజయం సాధించి లోక సభలో మళ్ళీ అడుగు పెట్టింది.

1980-01-06 ఎన్నికలలో ఇందిరా గాంధీ కాంగ్రెస్ మధ్యంతర ఎన్నికలలో భారీ విజయం సాధించి మరో సారి ప్రధాన మంత్రి బాధ్యతలను చేపట్టింది. ఈసారి విశేషం ....ఆమె స్వయంగా ఆంధ్ర ప్రదేశ్ లోని మెదక్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి భారీ ఆధిక్యతతో గెలుపొందింది.

రాజభరణాల రద్దు, 1966లో రూపాయి మూల్య న్యూనీకరణ, 1969లో బ్యాంకుల జాతీయా కరణ, బంగ్లా శరణాగతుల పునరావాసం లాంటి నిర్ణయాలతో పాటు దేశంలో పంటల ఉత్పత్తిని పెంచడానికి హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై గరీబీ హటావో నినాదం, 20 సూత్రాల పథకము లాంటి ప్రజాకర్షక పథకాలు చేపట్టింది. ఆమె 1984-06-05 ఇందిరా గాంధీ సిక్కు పవిత్ర స్థలమైన అమృత్సర్‌లోని స్వర్ణ దేవాలయం పై ఆపరేషన్ బ్లూ స్టార్ దాడి చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే 1984-10-31 భారత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీని ఆమె అంగరక్షకులు సత్వంత్ సింగ్, బితాంత్ సింగ్ లు న్యూ ఢిల్లీలోని ప్రధాని అధికార నివాసంలో కాల్చి హత్య చేశారు. 1984-11-03 ఇందిరా గాంధీ మృతదేహాన్ని దహనం చేశారు.

# ‘మహా’ ఏకపక్షంగా సాగేనా!

పార్టీకో ఎజెండా, ప్రాంతానికో సమస్య, కులానికో కోరికతో సంక్లిష్ట రాజకీయాలకు కేరాఫ్‌గా మారిన మహారాష్ట్రలో ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు ముందంజలో ఉన్నారో అంచనా వేయడం అంత సులభం కాదు. క్షేత్ర స్థాయి నుంచి అందుతున్న అనేక రకాల ట్రెండ్స్‌ని అధ్యయనం చేస్తున్న పీపుల్స్ పల్స్ పరిశోధనలో పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడవుతున్నాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొన్నటి లోక్‌సభ ఫలితాలే పునరావృతమవుతాయి అనుకోలేం. గడిచిన నాలుగు నెలల్లో ఇక్కడ అనేక మార్పులు సంభవించాయి. చాలా రాష్ట్రాల్లోలాగే మహారాష్ట్రలో కూడా కులం ఎన్నికలను ప్రభావితం చేస్తుంది. ఎస్సీలు, ఓబీసీలతో పాటు మరాఠాలు, ధంగార్లు పార్టీల భవిష్యత్తును నిర్ణయించబోతున్నారు. ముందు నుంచి దళితులు కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటున్నారు. కాంగ్రెస్‌ని దెబ్బ తీయడానికి ఎస్సీ, ఎస్టీ ఉప వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును బిజెపి సానుకూలంగా మార్చుకుంది. దళితుల్లో చీలిక తెచ్చి చంభర్‌లు, మాతంగ్‌లు, ఖాటిక్‌ల వంటి బౌద్ధేతర ఎస్సీలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది. తమను ఓబీసీలో చేర్చాలని మరాఠాలు చేస్తున్న డిమాండ్‌తో వారు తమకు దూరం అవుతారనే సందేహాల మధ్య ప్రత్యామ్నాయంగా ఓబీసీలను తమవైపు తిప్పుకోవడానికి బిజెపి వ్యూహాలు రచించింది. వివిధ ఓబీసీ కులాల నుంచి సీనియర్ నాయకులను ప్రోత్సహించడం, ఓబీసీ జాబితాలో కొత్తగా 15 చిన్న కులాలను చేర్చడం ద్వారా ఓబీసీలను గంపగుత్తగా తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ఎన్సీపీ అజిత్ పవార్ వర్గానికి చెందిన ఛగన్ భుజ్‌బల్ వంటి నాయకులను బలపరుస్తోంది. ఓబీసీలలో మాధవ్ మాలి, ధంగర్, వంజరి వంటి ప్రాతినిధ్యం లేని కులాలను కూడా బిజెపి సమీకరించింది. మరత్వాడా, పశ్చిమ మహారాష్ట్ర, విదర్భలో మరాఠాల ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి వంజరి సామాజిక తరగతిని ముందుకు తెస్తోంది. మహారాష్ట్రలో పలు సామాజిక వర్గాలు రిజర్వేషన్లు కోరుతుండటంతో, ఇతర కులాలు తమ ప్రయోజనాలు దెబ్బతింటాయని భయపడుతున్నాయి. ఆయా సామాజిక తరగతుల వారిని ఆకర్షించడానికి పార్టీలో ప్రాధాన్యతనివ్వడం, పదవులనివ్వడం ద్వారా అటు ఎంవీయే, ఇటు మహాయుతి ఎత్తులు, పైఎత్తులు వేస్తున్నాయి. బీజేపి 1995 నుంచి పట్టణ ఓటర్లను ఆకర్షించడానికి ఒక ప్రణాళిక ప్రకారం అడుగులు వేస్తోంది. బిజెపి చేపట్టిన రోడ్లు, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రంలోని మహాయుతి ప్రభుత్వం చేయూతనిచ్చింది. దీంతో ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాల పట్ల పట్టణ ప్రజల్లో అంచనాలు పెరిగేలా చేయగలిగింది. మరోవైపు, గ్రామీణంలో ఆదరణ ఉందని భావిస్తున్న ఎంవీయే కూటమి ఓటర్లను తనవైపు తిప్పుకునేందుకు స్థానిక సవాళ్లను అధిగమించడంతో పాటు, మహారాష్ట్ర ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపాల్సి ఉంది. విదర్భ, మరాఠ్వాడాలో వ్యవసాయ సంక్షోభం తీవ్రంగా ఉంది. రైతులు అప్పుల్లో కూరుకుపోవడం, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం వంటి ఒత్తిళ్లతో తీవ్రస్థాయిలో ఆత్మహత్యలు నమోదవుతున్నాయి. వారు పండించే పంటలకు మద్దతు ధర, మెరుగైన మార్కెట్ల సదుపాయాలు వంటి పరిష్కారాలు అందించగలమనే నమ్మకం కలిగిస్తేనే గ్రామీణ ఓటర్ల మద్దతును ఏంవీయే పొందగలుగుతుంది. మహారాష్ట్రలో నిరుద్యోగం అతి పెద్ద సమస్యగా మారింది. ఉపాధి కల్పించాలని స్థానిక యువత కోరుతోంది. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడానికి ఎంవీయే దగ్గర ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో వచ్చే నాలుగైదు రోజుల్లోనైనా స్పష్టంగా చెప్తే, నిరుద్యోగుల ఓట్లు పడే అవకాశం ఉంది. అంతేకాక, రాష్ట్రంలో ప్రాంతానికో సమస్య ఉంది. ఈ సమస్యల్ని పరిష్కరించడంలో అధికార మహాయుతి విఫలమైందనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, అదే సమయంలో మహా వికాస్ అఘాఢి తమ సమస్యల్ని తీర్చగలదా? అనే సందేహం కూడా ప్రజలను వెంటాడుతోంది. 36 స్థానాలున్న ముంబైలో మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఇళ్లు దొరకడం గగనమైంది. ధారవి సహా మురికివాడలను శుభ్రం చేయడానికి చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయడంలో అధికారపక్షం విఫలమైంది. ముంబైలో బస్సులు, లోకల్ ట్రైన్స్ సహా ప్రజా రవాణా సమస్యలకు సరైన పరిష్కారం చూపించలేకపోయింది. మహారాష్ట్రలో 39 స్థానాలు ఉన్న థానే, కొంకణ్ ప్రాంతంలో వధవన్ పోర్ట్, విహార్ అలీబాగ్ మల్టీమోడల్ కారిడార్, బర్సులో పెట్రో కెమికల్ రిఫైనరీ వంటి ప్రాజెక్టుల పట్ల ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారు. ఇవి తమ చుట్టూ ఉన్న పర్యావరణాన్ని నాశనం చేస్తాయని భావిస్తున్నారు. వీటికి అధికారపక్షం పరిష్కారం చూపలేకపోయింది. మరోవైపు ఏంవీయే నుంచి కూడా దీనిపై స్పష్టమైన భరోసా రావడం లేదు. దీంతో పాటు థానే, కొంకణ్ ప్రాంతంలో నిరుద్యోగం పెరగడం, రారుగఢ్ నుంచి వలసలు పెరగడం స్థానిక ప్రజలు ఇబ్బందులుగా భావిస్తున్నారు. 58 స్థానాలు ఉన్న పశ్చిమ మహారాష్ట్ర నుంచి పెద్ద ప్రాజెక్టులను గుజరాత్‌కి తరలడంతో నిరుద్యోగం పెరిగిందని యువత అభిప్రాయ పడుతోంది. ఇక్కడ సాగునీటి సమస్యలను కూడా మహాయుతి పరిష్కరించలేకపోయింది. 47 స్థానాలు ఉన్న ఉత్తర మహారాష్ట్రలోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాల అభివృద్ధి జరగలేదు. దీంతో గిరిజనులు మహాయుతి పట్ల అసంతృప్తిగా ఉన్నారు. మరోవైపు మద్దతు ధరపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పట్ల ఉత్తర మహారాష్ట్రలో అధికంగా ఉండే ఉల్లి రైతులు ఆగ్రహంగా ఉన్నారు. విదర్భ ప్రాంతంలో అధికంగా 62 స్థానాలున్నాయి. ఇక్కడ పత్తి, సోయాబీన్ రైతులు తమ పంటకు కనీస మద్దత ధర కావాలని ఆందోళనలు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కొన్ని చోట్ల పులుల సంచారం పెరిగి జనావాసాల్లోకి వస్తున్నాయని ఫిర్యాదులు ఇస్తున్నా సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. పారిశ్రామిక అభివృద్ధి కేవలం నాగ్‌పూర్‌కే పరిమితం అయ్యిందని, దీంతో ఇతర చిన్న పట్టణాల్లో నిరుద్యోగం పెరిగిందని యువత అసంతృప్తిగా ఉంది. రాష్ట్రంలో మహాయుతి, ఎమ్‌వీయే కూటముల మధ్య పోటాపోటీ ఉండడంతో రాజ్ థాకరే, ప్రకాష్ అంబేద్కర్, అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని చిన్న పార్టీలను, నాయకులను ప్రజలు పక్కన పెట్టారు. దీంతో ఈ ఎన్నికలు రెండు కూటముల మధ్య ద్విముఖ పోటీగా మారాయి. అయితే, ఈ చిన్న పార్టీల నాయకుల్లో ఎవరైనా అనుహ్యా ఫలితాలు సాధిస్తే, ఇరు కూటముల పరిస్థితి ఎలా వుంటుందో!

# కనుమరుగు అవుతున్న కట్టడాలు
# తెరమరుగు అవుతున్న చారిత్రక నిర్మాణాలు...

### రక్షణపై శ్రద్ధ లేని ప్రభుత్వాలు

ప్రపంచ సాంస్కృతిక వారసత్వ దినోత్సవం ప్రతి ఏట నవంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు ‘భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ’, ‘రాష్ట్ర పురావస్తు శాఖ’లకు బాధ్యతలు అప్పగించ బడ్డాయి. అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకుల లో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. శ్రీముఖుని కి చెందిన నాణాలను, ధర్మపురి వాస్తవ్యుడైన చారిత్రక పరిశోధకుడు కీర్తిశేషులు సంగనభట్ల నరహరిశర్మ కనుగొన్నాక, శాతవాహన వంశానికి మూల పురుషుడు అనదగిన శ్రీముఖుడు, కోటిలింగాల రాజధానిగా చేసుకొని పరిపాలించాడని రుజువైనాక, చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల ఛత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై “బుద్ధం శరణం గచ్ఛామి” అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషా యిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్నికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా ‘‘దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా”, “జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం”గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీ యకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం

– కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని,

చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది.

# పారిశుద్ధ్యంపై అవగాహన అనివార్యం




ప్రతి సంవత్సరం నవంబర్ 19న జరుపుకునే ప్రపంచ టాయిలెట్ దినోత్సవం, మానవ జీవితంలో పారిశుద్ధ్యం, ఆరోగ్యం, సురక్షితమైన మరుగుదొడ్ల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ప్రజలలో శుభ్రమైన పరిసరాల ప్రాముఖ్యతను జాగృతం చేయడం, ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల వారికి టాయిలెట్ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రోత్సహించడం. 2001లో, సింగపూర్‌కు చెందిన సామాజిక కార్యకర్త విరాధాన్ బెంకటేశన్ వరల్డ్ టాయిలెట్ ఆర్గనైజేషన్ను స్థాపించారు. టాయిలెట్ సమస్యలు సమాజంలో ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లుగా గుర్తించి, ఈ అంశంపై గ్లోబల్ అవగాహన పెంచే దిశగా కృషి ప్రారంభించారు. 2013లో, ఐక్యరాజ్య సమితి ఈ ప్రయత్నాన్ని గుర్తించి, ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. మురికి నీరు, శుభ్రత లేమి కారణంగా డయేరియా, మలేరియా వంటి అనేక అంటువ్యాధులు ప్రబలుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) ప్రకారం, ప్రతి సంవత్సరం లక్షలాది మంది చిన్న పిల్లలు మరుగుదొడ్ల అసౌకర్యం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. సురక్షిత మరుగుదొడ్ల ఏర్పాటు, పరిశుభ్రత అనుసరణతో అనేక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు. ముఖ్యంగా మహిళలు, బాలికలు మరుగుదొడ్ల కొరత కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా పాఠశాలలలో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల వారు చదువు మధ్యలోనే మానేస్తున్నారు. సురక్షిత మరుగుదొడ్లు సమాజంలో మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించడమే కాక, సమాన అవకాశాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సరైన మురుగు నీటి నిర్వహణ లేకపోవడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుంది. భూమి మరియు నీటి కాలుష్యానికి ఇది ప్రధాన కారణం. సురక్షిత మరుగుదొడ్లతో కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా 3.6 బిలియన్ మంది సరైన పారిశుధ్య సదుపాయాలు లేకుండా జీవిస్తున్నారు. గ్రామీణ మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో శుభ్రమైన మరుగుదొడ్ల కొరత అత్యంత తీవ్రమైన స్థాయిలో ఉంది. పిల్లల మానసిక ఆరోగ్యం, మహిళల భద్రత మీద కూడా టాయిలెట్ సౌకర్యాల లేమి ప్రతికూల ప్రభావం చూపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా టాయిలెట్ అవసరాలపై ప్రజలలో అవగాహన కల్పించడానికి పలు ప్రచార కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ప్రకారం, 2030 నాటికి ప్రపంచం లోని ప్రతి ఒక్కరికి శుభ్రమైన మరియు సురక్షితమైన మరుగుదొడ్లు అందించాలన్నది లక్ష్యం. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరుగుదొడ్ల నిర్మాణంలో ముందుండి భాగస్వాములు కావాలి. ప్రతి ఒక్కరూ ఈ సమస్యపై చైతన్యవంతులై కృషి చేయవచ్చు. టాయిలెట్ ప్రాముఖ్యతను కుటుంబ సభ్యులు, స్నేహితులతో చర్చించాలి. పాఠశాలలు, గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సహాయ పడాలి. పారిశుద్ధ్యానికి సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాలను ప్రోత్సహించాలి.

# బెల్లంపల్లి ఏరియా ఎస్సీ ఈడబ్ల్యూఏ నూతన కమిటీ ఎన్నిక



బెల్లంపల్లి, నవంబరు17 (వుదయం ప్రతినిధి)సింగరేణి కాలరీస్ ఎస్సి ఎస్టీ ఉద్యోగుల బెల్లంపల్లి ఏరియాల నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఆంథోటి నాగేశ్వరావు, ట్రెజరర్ జిమ్మిడి మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. బెల్లంపల్లి ఏరియా కన్వీనర్ చంద్రగిరి అనిల్ కుమార్,కో కన్వీనర్ గా బొజ్జపల్లి రావేందర్, చీఫ్ అడ్వైజర్ గా ఎంపీ వెంకటేష్, చీఫ్ ఆర్గనైజషన్ సెక్రటరీగా సార్ల రమేష్, ట్రెజరర్ గా దుర్గం శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ తిరుసుల్లా రమేష్, ఆర్గనైజషన్ సెక్రెటరీ ఓరం కిరణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా చెన్నమళ్ళ మహేష్, దుర్గం అశోక్, ఇరుముల రాజయ్య, నాతరి రమేష్, దుర్గం మల్లేష్ ను ఎన్నుకోవడం జరిగింది. జరిగిందని, కమిటీ పత్రాన్ని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ జీఎం ఏం. శ్రీనివాస్. బెల్లంపల్లి ఏరియా లైసెన్స్ ఆఫీసర్ రెడ్డిమల్ల తిరుపతి, ఎస్సి ఎస్టీ జనరల్ సెక్రెటరీ ఆంథోటి నాగేశ్వరావు అందజేశారు..

# బాలల హక్కులను పరిరక్షించటం మన బాధ్యత...

## : మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి



కుత్బుల్లాపూర్, నవంబర్ 18,(వుదయం ప్రతినిధి ), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా ప్రభుత్వ బాలుర ప్రత్యేక సదనం (గవర్నమెంట్ స్పెషల్ హెూం ఫర్ బాయ్స్ హైదరాబాద్)(డిపార్ట్మెంట్ ఆఫ్ జువెనైల్ వెల్ఫేర్ కరెక్షనల్ సర్వీసెస్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్ హైదరాబాద్) లో బాలల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బాలల హక్కుల వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈనెల 20న ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కలిగించి, పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం నిర్వహించబడుతుందని పిల్లల హక్కులను పరిరక్షించడం మన బాధ్యత అని తెలిపారు. సమాజంలో చిన్నారులకు హక్కులు ఉంటాయని, ఆ హక్కుల ఉద్దేశం అభివృద్ధి రక్షణ అని తెలియజేస్తూ సత్ప్రవర్తనతో విద్యా బుద్దులు అభ్యసిస్తూ భవిష్యత్ లో ఉన్నత స్థానాలకు ఎదగాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సూపరింటెండెంట్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్ సుజాత గౌతమి, డిప్యూటీ సూపరింటెండెంట్ కాశీ విశ్వనాథ్, సీనియర్ హౌస్ మాస్టర్ ఉమేష్, స్టాఫ్ సభ్యులకు అభినందనలు తెలుపుతూ పిల్లలకు బాలల దినోత్సవం బాలల హక్కుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హౌస్ లోని నూతన భవనం, పండ్లు కూరగాయల తోటలు పర్యవేక్షించి, చేనేత శిక్షణ కేంద్రాన్ని సందర్శించి పిల్లలు నేసిన బ్లాంకెట్స్, కార్పెట్స్, డోర్ మాట్స్ పరిశీలించి వారి నైపుణ్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సుకృత, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, ఆంజనేయ వర్మ, భాస్కర్ చారి, మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం...ఎంఈఓ సలీం షరీఫ్..



కోదాడ టౌన్ నవంబర్ 18(వుదయం) స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. సోమవారం హుజుర్ నగర్ రోడ్డు బైపాస్ పక్కన శ్రీ శే స్వర్గీయ రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలములు నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నిధానంలో అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.అన్నదానం మహాధానం అని కులాలు, మతాలకు అతీతంగా అన్నదానం నిర్వహించడం అభినందిచదగ్గ విషయం అని ఇలాంటి కార్యక్రమలకు నా సహాయ సహకారాలు ఉంటాయి అని నిర్వాహకులను అభినందించారు. నిర్వాహకులు శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ అన్నధాతగా జిల్లా కోర్టు సూపరడెంట్ దంపతులు విజయభాస్కర్ రెడ్డి, రజిని దంపతులు అన్నదాతలుగా వ్యవహరించారు. 400 మంది అయ్యప్ప, శివ, సర్వదిక్ష స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటసూర్యారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి (41) ఫిర్యాదులు

రంగారెడ్డి జిల్లా ,నవంబర్18(వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశమ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల వద్ద నుంచి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతలతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా వెంట వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వివిధ అంశాలపై 41 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.రెవెన్యూ శాఖ 36 , ఇతర శాఖలకు 5 మొత్తం 41 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

## ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



బెల్లంపల్లి, నవంబరు18 (వుదయం ప్రతినిధి) దీర్ఘకాళికంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరిగిందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాపు కార్యలయంలో కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొదటి రోజు కావడంతో భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 251 అర్జీల ప్రజల నుంచి ఎమ్మెల్యే స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపించామని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అన్నారు.

ప్రజా ద్రబార్లో అధిక సంఖ్యలో భూ సమస్యలపై అర్జీలు వచ్చాయని ఆ శాఖ అధికాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, డీఈఓ యాదయ్య మందమార్రీ ఏరియా జీఎం, మున్సిపల్ ఛైర్ పర్సన్ జక్కుల స్వేత ఆయా మండలాల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు లిఅధికారులు సిబ్బందికి అభినందనలు లిజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నూర్యాపేట నవంబర్ 18(వుదయం) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 16,543 మంది అభ్యర్థులకు గాను, 9,232 మంది హాజరు కాగా, 7,311 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. సగటున 55.8 శాతం హాజరు నమోదయ్యిందని అన్నారు. పరీక్షలకు విధులు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి, పోలీసు అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# అధైర్య పడొద్దు.. పార్టీ అండగా ఉంటుంది: మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే..



(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మహ్మద్ నగర్ మండల కేంద్రంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే బి ఆర్ స్ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పాలనలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రజలకు కాంగ్రెస్ పాలన అర్థమైందని బి ఆర్ స్ కు మళ్లీ మంచి రోజులు వస్తాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా సత్తా చాటాలని కార్యకర్తలకు సూచించారు.బి ఆర్ స్ పాలనలో రైతు బంధు, రైతు భీమా తదితర పథకాలు సకాలంలో అందాయని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు.కార్యకర్తలు అధైర్య పడవద్దని ఎల్లప్పుడూ తాము అండగా ఉంటామని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ,అన్నారు ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లాల జెడ్పీ మాజీ ఛైర్మన్ దాఫెదర్ రాజు.మరియు మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ, గంగారెడ్డి, వాజిద్ అలీ, సంగమేశ్వర్ గౌడ్, లింగాల రామచందర్, లక్ష్మీనారాయణ, నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు..

# నిజాంసాగర్ ప్రాజెక్ట్ లో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే..



(వుదయంప్రతినిది)జుక్కల్ నియోజకవర్గం. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ రిజర్వాయర్ లో సోమవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చేప పిల్లలను విడుదల చేశారు. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేప పిల్లల పెంపకం పై దృష్టి సారించినట్లు తెలిపారు. 100% సబ్సిడీ పై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నామని, మత్స్యకారులు ఈ ఆకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.మత్స్య కార్మికుల జీవనోపాధి కోసం ప్రభుత్వం రాయితీపై చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. ప్రాజెక్టులో ఈ సంవత్సరం 24 లక్షల చేప పిల్లలను వదులుతామని తెలిపారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక కో ఆపరేటివ్ రాష్ట్ర ఛైర్మన్ మెట్టు సాయికుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఎఫ్డివో డోలి సింగ్, నాయకులు మల్లికార్జున్, ఆకాష్, బాల సాయిలు, గంగి రమేష్, రామకృష్ణ, లక్ష్మయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...

# టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుకు వినతి పత్రం అందజేసిన కిరణ్ రాయల్.



తిరుపతి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) తిరుమలలో కొన్ని మఠాలలో భక్తుల నుంచి లక్ష రూపాయలను వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని,

సామాన్య భక్తులు తిరుమలలో పెళ్ళీలు చేసుకునే పరిస్థితి లేదని, సోమవారం జరిగే బోర్డు మీటింగ్ లో వీటిపై చర్చించి చర్యలు తీసుకోవాలని కిరణ్ రాయల్ టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడుకు తిరుమలలో సోమవారం వినతి పత్రం అందజేసారు. ఇప్పటికే సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లకు వినతి పత్రం అందజేశామని ఆయన తెలియజేశారు. కొందరు స్వామీజీలు అక్రమ కట్టడాలు కూడా పరిశీలించి వాటి పై చర్యలు తీసుకోవాలని.. గతంలో టీటీడీ ఈవో కు తెలియపరిచామన్నారు. భవిష్యతులో మఠాలు సామాన్య భక్తులకు అందుబాటులో తెచ్చేలా చర్యలు తీసుకోవాలి ఛైర్మన్ ను కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి...

## : ఎమెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్, నవంబర్ 18,(వుదయం ప్రతినిధి ),ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వానపత్రికలను పలువురు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శామీర్ పేట్ హన్మంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతి సెలూన్ ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్...



కుత్బుల్లాపూర్, నవంబర్ 18,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 10వ డివిజన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి సెలూన్ ను ఎన్ఎంసి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ మేయర్, సీనియర్ నాయకులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, నాయకులు తల్లారి సాయి ముదిరాజ్, సెలూన్ యజమానులు శ్రీను, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ అలీ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు...

## : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



కుత్బుల్లాపూర్, నవంబర్ 18,(వుదయం ప్రతినిధి ),126 – జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హజరత్ అలీ జ్ఞాపకార్థం నిర్వహించిన "ఫతేహా చెహ్లుం" సంతాప సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిత్యం ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చి సమస్యల పరిష్కారంలో నిరంతరం పోరాడిన సీనియర్ నాయకులు హజరత్ అలీ మరణం వారి కుటుంబ సభ్యులకే కాదు బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు. బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడూ అండగా ఉంటుంది. ఈ సందర్భంగా హజరత్ అలీ జ్ఞాపకార్థం కురాన్ లోని పవిత్ర ప్రవచనాలను ముద్రిస్తూ రూపొందించిన పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేణు యాదవ్, జై హింద్, సయ్యద్ రషీద్, పాషా భాయ్, సల్మాన్, షేఖ్ ఖాదర్, చంద్రశేఖర్, యాదగిరి, సయ్యద్ ముంతాజ్ అలీ, సయ్యద్ ఇంతియాజ్, సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ జానీ కుటుంబానికి బియ్యం అందజేత



యాదాద్రి భువనగిరి/రాజాపేట. నవంబర్ 18 వుదయం ప్రతినిధి: రాజపేట మండల కేంద్రానికి చెందిన ఎండి జానీ ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి రేగు ఫౌండేషన్ . రేగు సిద్ధులు 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సంగం మధు. గోల్కొండ బిక్షపతి. కాకర్ల భరత్. గుర్రం శ్రవణ్. గుంటి రాజయ్య. చిన్నం శేషాద్రి. మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బూటకంగా మారుతున్న భూముల పంపిణీ?

శంకరపట్నం ,నవంబర్18(వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో భూముల పంపిణీ బూటకంగా మారుతుంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ బీసీ ఎస్టీలకు భూములు పంపిణీ చేస్తామని హామీని ఇచ్చింది. కానీ ఆ హామీ 10 సంవత్సరాల పాటు ఎక్కడ భూమిని పంపిణీ చేయలేదు. దళితులకు మూడు ఎకరాల భూమిని ఇస్తానని చెప్పి ఆచరణలోకి తీసుకురాలే. ఆ భూముల కోసం కళ్ళల్లో వత్తులు, పెట్టుకొని సంవత్సరాల తరబడి ఎదురు చూశారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడం జరిగింది. ముఖ్యమంత్రిగా ఇనుముల రేవంత్ రెడ్డి అధికారికంగా పదవి బాధ్యతలు చేపట్టారు. చేపట్టి 12 నెలలు కావస్తుంది ఇంతవరకు భూ పంపిణీ విషయంపై ఏ ప్రస్తావన తీసుకురాలేదు దీంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు భూముల కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఈ శంకరపట్నం మండలంలో మక్త , కాచాపూర్, మెట్టుపల్లి, కేశవపట్నం, చింతగుట్ట, అంబాల పూర్, గద్దపాక, మొలంగూర్, తదితర గ్రామాల్లో మిగులు భూములు ఉన్నట్లు రెవెన్యూ రికార్డులే చెపుతున్నాయి. రెవెన్యూ అధికారులు తాము ఏమి చేయలేదని ప్రభుత్వం చెప్తే చేస్తాం కానీ రెవెన్యూ అధికారులు అంటున్నారు.



బంజరాయి, కారుష్ కథ, పరంపోగు, తదితర భూములు ఉన్నాయని. రెవెన్యూ రికార్డులను బట్టి తెలుస్తుంది. రెవెన్యూ రికార్డులను బట్టి భూముల పంపిణీ జరిగితే రైతులు, కూలీలు, గ్రామాల నుండి వలసలు పోవడం ప్రభుత్వం అడ్డుకోగలుగుతుంది. దళితులకు మూడు ఎకరాల భూమి, ఇవ్వకున్నా పర్వాలేదు కానీ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పది లక్షల రూపాయలను ఇవ్వాలని కొందరు అంటున్నారు. మరికొందరు మెజార్టీగా భూముల పంపిణీ తమకు విముక్తి జరుగుతుందని రైతులు అంటున్నారు. గ్రామాల్లో ఎన్నికల వాతావరణం అప్పుడే కనిపిస్తుంది. ఎన్నికలకు భూ పంపిణీకి అనుసంధానం జరుగుతాదా అనే కోణంలోకి చూస్తే పలుగురు పలు రకాలుగా భావిస్తున్నారు. ఈ మండలంలో మిగులు భూములు ఎంత ఉందో గ్రామాల వారీగా రెవెన్యూ అధికారులు లెక్కలు తీయాలని పోతున్నారు రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జోక్యం చేసుకొని మిగులు భూముల వ్యవహారం చేపట్టవలసిందిగా రైతులు కోరుచున్నారు. భూమిలేని వారికి ముందుగా భూ పంపిణీ చేయాలని వారు అంటున్నారు.

# చేతన ఫౌండేషన్ చైర్మన్ పుట్టినరోజు సందర్బంగా పలు సేవ కార్యక్రమాల నిర్వహణ.



బయ్యారం (వుదయం ప్రతినిధి)నవంబర్ 18.బయ్యారం మండలానికి చెందిన చేతన ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ వెనిగళ్ళ రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా ఖమ్మంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఖమ్మం పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బోనకల్ వృద్ధాశ్రమంలో అన్నదానం చేసి, దుప్పట్లు పంచారు. హైదరాబాదులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ లోని ఏలూరు, బావట్ల జిల్లాల్లో వృద్ధాశ్రమలకు సహాయం అందించడం జరిగింది. చేతన ఫౌండేషన్ స్థాపకుడు వెనిగళ్ళ రవి కుమార్ సమాజంలో అట్టడుగువర్గాల సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు సమాజంలో సోదరభావం,మంచి మనస్తత్వాన్ని పెంపొందిస్తుందని అయన తెలిపారు.

# కుల సర్వేను స్వాగతించిన 'వేముల'!

హనుమకొండ నవంబర్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక,విద్యా,రాజకీయ మరియు కు సర్వే,సమగ్ర ఇంటింటి కుటుంబ కులగణనను తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత సంపూర్ణంగా సహకరించారు. సర్వేకు వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉపేందర్కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. ఈ నెల 6న నక్కలగుట్టలోని సాయి రామ్ టవర్స్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమీషనర్ డాక్టర్ అశ్వని తానాజీ కుటుంబాలను గుర్తించే కార్యక్రమాన్ని ప్రారంభించిన సంఘతి తెలిసిందే!కాగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిమిత్తం ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉపేందర్ సోమవారం సాయి రామ్ టవర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల సదానందం నేత కుటుంబ వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వేముల సదానందం నేత మాట్లాడుతూ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు సర్వే అధికారులకు తెలిపితే సంక్షేమ పథకాలకు అర్హులు కామని ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని వాటిని రాష్ట్ర ప్రభుత్వం తేటతెల్లం చేయాలని కోరారు. ప్రజలు తమ కులాన్ని సగర్వంగా నమోదు చేయించుకోవాలని,అప్పుడే వెనకబడిన తరగతుల చెందిన కులాలకు రాజకీయంగా, ఆర్థికంగా న్యాయం జరుగుతుందని వేముల పేర్కొన్నారు.



చాలా మంది స్థిర చరాస్తుల వివరాలు నమోదు చేయించుకోవడానికి వెనుకాడుతున్నారని తెలుస్తున్నదని. మీరు చెప్పకపోయినా ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు ప్రభుత్వం దగ్గర లేవా అని వేముల గుర్తు చేశారు. ఆస్తులు,అప్పులు వివరాలు నమోదు చేసుకుని సర్వే అధికారులకు సహకరించాలని వేముల కోరారు.

# జాతీయ స్థాయిలో జిల్లా కూచిపూడి కళాకారుల ప్రతిభ

**తెలుగువారి గొప్ప నృత్య సంపద కూచిపూడి**

**నాట్య గురువు అన్నం కల్పన కు శిష్య బృందానికి అవార్డుతో సత్కారం సన్మానం**



మంచిర్యాల నవంబర్ 18వుదయం భారతీయ శాస్త్రీయ సంప్రదాయ నృత్యాలన్నీ దేవుళ్లను ఆరాధిస్తూ కొనసాగుతాయి. అందుకే ఆయా అంశాలకు కళాకారులు పలికించే భావాల్లో ఆ భగవంతున్ని సాక్షాత్కరిస్తాడని వక్తలన్నారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఫారం ప్రైడ్ ఇండియా కల్చర్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్ లో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని రెండు రోజులు పాటు నిర్వహించిన నేషనల్ లెవెల్ ఆర్ట్స్ అండ్ కల్చర్ అవార్డు ఫెస్ట్ నృత్య సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి కళాకారులు చక్కటి అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు. భారతీయ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా "డాక్టర్ వేదాంతం రాజేశం మాస్టర్ కూచిపూడి లెజెండరీ" హాజరయ్యారు.

. ఈ నాట్యోత్సవంలో సోమవారం తెలంగాణలోని మంచిర్యాల జిల్లా నుండి శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, గురువు, నేషనల్ లెవెల్ డా? ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్ లెన్స్ అవార్డు గ్రహీత, నాట్య విభూషణి శ్రీ అన్నం కల్పన శిష్య బృందం శ్రీకరి, వినుజ, ఓజస్వి, శివాళిక, అభిజ్ఞ శ్రీ, హిరణ్య, సాధిక, అలోఖి, జ్ఞాపిక ప్రవస్తి, ఆరాధ్య, గీతిక, కూచిపూడి నాట్య ప్రదర్శనలు చెశారు. వారి ప్రతిభను గుర్తించి. "అవార్డుతోపాటు సర్టిఫికెట్ మెడలు, బ్యాడ్జీలు ప్రధానం చేశారు. అనంతరం గరువు అన్నం కల్పన ను అవార్డ్" తో ఘనంగా సన్మానించి సత్కరించారు..

మంచిర్యాల జిల్లా నుండి శ్రీ నందిని నృత్యాలయం ఆధ్వర్యంలో జాతీయస్థాయి లో నృత్య ప్రదర్శన చేసి అవార్డులు అందుకున్నందుకు మన జిల్లాకే గౌరవకరమని పలువురు ప్రశంసించి అభినందనలు తెలియజేశారు..

# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

## భోస్లే నారాయణరావు పటేల్



ముధోల్:18నవంబర్(వుదయం ప్రతినిధి) ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భోస్లే నారాయణ రావు పటేల్ అన్నారు. సోమవారం భైంసా పట్టణానికి చెందిన జ్యోతి, దహిమలకు పార్టీ కా ర్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుంద ని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హ యాంలోనే బడుగు,బలహీన వర్గాలకు న్యాయం జరుగు తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అ ధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకాలను పేదల కు అందుతున్నాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ము ధోల్ మండల అధ్యక్షులు రావు ల గంగారెడ్డి,కుంటాల మాజీ ఎంపీపీ భోజరాం పటేల్, యూ త్ అధ్యక్షులు రావుల శ్రీనివా స్,ఎస్సిసెల్ భైంసా మండల అధ్యక్షులు శరత్ దొంగ్రే,నాయ కులు భోజరాం, గణేష్

# కుక్కల దాడిలో రెండు మేక పిల్లలు మృత్యువాత



ముధోల్, 18నవంబర్(వుదయం ప్రతినిధి) ముధోల్ లోని కొలిగల్లీలో సోమవారం కుక్కలు రెండు మేక పిల్లలపై దాడి చేసి చంపేశాయి. ఇంటి వద్ద దొడ్డిలో దాచి ఉంచిన మేక పిల్లలపై కుక్కలు దాడి చేయగా అవి అక్కడికక్కడే మృతి చెందాయి. ముధోల్ కు చెందిన వరగంటి నిఖిల్ ప్రతీ రోజు మాదిరిగా మేక పిల్లలను ఇంటి ఆవరణలో వదిలాడు. దీంతో కుక్కలు వాటిపై దాడి చేయడంతో రెండు మేక పిల్లలు మత్యువాత పడ్డాయి. సమాచారం తెలిసిన నిఖిల్ మేక పిల్లల వద్దకు వచ్చి బోరున విలపించాడు. తమ రోజువారి బతుకుదెరువు అయినా మేక పిల్లలపై కుక్కలు దాడి చేసి చంపడంతో బోరున విలపించారు. మృతి చెందిన మేక పిల్లల విలువ రూ.20 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. తనకు ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని కోరాడు.

# సర్వే చేస్తున్న టీచర్లను భయభ్రాంతులకు గురి చేయడం శోచనీయం



నిజాంసాగర్, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో చేపట్టిన కులగలను సర్వేలో భాగంగా సర్వే అధికారులుగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను వినియోగించుకుంటున్నారని, కానీ వారిని సంబంధిత అధికారులు భయభ్రాంతులకు గురి చేయడం శోచనీయమని ఎస్ టి యు టి ఎస్ రాష్ట్ర చైర్మన్ హనుమంత్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం నిజాంసాగర్ మండలాన్ని సందర్శించి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగలను సర్వేలో టీచర్లను సర్వే అధికారులుగా వినియోగించుకుంటున్నప్పటికీ వారికి ఏ మేరకు రెమ్యూనరేషన్ చెల్లిస్తారో ప్రకటించకపోవడం బాధాకరం అన్నారు. అదేవిధంగా సమర్థిత ఉన్నతాధికారులు సర్వే చేస్తున్న టీచర్లను త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని ఒత్తిడి తీసుకురావడం మంచి పద్ధతి కాదన్నారు. సర్వే ను పొడిగించాలని, సెలవు రోజుల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు యు.సి.ఎల్ ప్రత్యేకంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు టి ఎస్ ప్రధాన కార్యదర్శి కె. రాములు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బెల్ట్ లు సాధించిన గద్వాల విద్యార్థులు



(గద్వాల నవంబరు 18 వుదయం ప్రతినిధి ) డ్రాగన్ షోటో ఖాన్ కరాటే స్పోర్ట్స్ వారి ఆధ్వర్యములో మక్తల్ కేంద్రములో మిర్వహించే బెల్ట్ టెస్టులను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డ్రాగన్ శోటో ఖాన్ కరాటే విద్యార్థులు పాల్గొనడం జరిగింది. గద్వాల జిల్లాకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. వీరిలో అయిదు గురు విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించడం జరిగింది , వీరు అక్షయ్ జగ్గలి, విజయ్, నరసింహ, కే ప్రశాంత్, ఎండి అబుసర్ లు బ్లాక్ బెల్ట్ సాధించడం జరిగింది. మిగతా విద్యార్థులు ఎల్లో బెల్టు ను సాధించుకున్నారు. తమ పిల్లలకు ఎంతో చాక చక్యంగా విద్యను నేర్పిన మాస్టర్ అర్పత్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరి కరాటే వ్యవస్థాపకులు శాలం , బిన్ ఉమర్, కరాటే చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, కరాటే అడ్వైసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల జోరు

# మద్యం అమ్మకాలు?

శంకరపట్నం ,నవంబర్18(వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో బెల్ట్ షాపుల జోరు కొనసాగుతుంది. వీటి ద్వారా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పరిమితికి మించి లిక్కర్ సప్లై ఎక్సైజ్ శాఖ అండ దండలతో జోరుగా సాగుతుంది. గ్రామాల్లో ఈ బెల్ట్ షాపుల దందా జోరుగా కొనసాగడానికి ఎక్సైజ్ శాఖ అధికారులు అండదండలు కొనసాగుతున్నాయి. ఈ మండలంలో 5 వైన్ షాపులు ఉన్నప్పటికీ బెల్ట్ దందా కొనసాగుతుంది. ఈ షాపుల నుంచి బెల్ట్ షాపులు లిక్కర్ సర్ పరా జరుగుతుంది. వైన్ షాపుల కంటే క్వాటర్కు 30,40, రూపాయలు అదనంగా బెల్ట్ షాపులు వారు అమ్ముతున్నారు. ఈ బెల్ట్ షాపులు యజమాన్యాలు మద్యం అమ్మకాలు కొనసాగబట్టి గ్రామాల్లో విచ్చలవిడిగా గొడవలు పెట్టుకుంటున్నారు. ఇదేంటని అడిగిన వారిని వారిపైకే మరలబడి తిడుతున్నారు. ఈ బెల్ట్ షాపులు తమ ఇంటి పక్క పొంటి అమ్ముతున్నారని ఇంటి యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం 10 గంటలకు వైన్ షాపులు మూయాలని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు కానీ బెల్ట్ షాపులు



ఎలాంటి నిబంధనలు పాటించడం లేదు. ఈ బెల్ట్ షాపులు నడిపించేవారు 18 ఏళ్ల వయస్సు వారే అమ్ముతున్నారు. వారిని గుర్తించి ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరుతున్నారు. మండలంలో ప్రధాన రహదారి పక్కనే లిక్కర్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వివరిస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రోడ్డుపై ప్రమాదాల సంఖ్య ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఈ లిక్కర్ దందా వ్యవహారం జిల్లా అధికారులు పట్టించుకోవాలని వారు కోరుతున్నారు.

# కూచిపూడి నృత్యంలో 'వేదాన్షి'కి ఫస్ట్ ప్రైజ్!

హన్మకొండ, నవంబర్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : గుంటూరు జిల్లా నంబూర్ గ్రామంలోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వివిఐటి) ఆధ్వర్యంలో నిర్వహించిన 2024 బాలోత్సవ్ పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో వరంగల్ నగరానికి చెందిన చిన్నారులు తమ సత్తా చాటారు. హన్మకొండలోని సద్గురు శ్రీ శివానంద నిత్యమాల డాన్స్ స్కూల్ లో బొంపెల్లి సుధీర్ రావు ఆధ్వర్యంలో శిక్షణ పొందిన రౌతు వేదాన్షి సబ్ జూనియర్స్ విభాగంలో కూచిపూడి శాస్త్రీయ నృత్యంలో ఫస్ట్ ప్రైజ్ గెలుచుకున్నారు. ఈ మేరకు వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ చేతులమీదుగా రౌతు వేదాన్షి బహుమతిని అందుకున్నారు. రౌతు వేదాన్షి సబ్ జూనియర్స్ విభాగంలో కూచిపూడి నృత్యంలో మొదటి బహుమతి గెలుపొందడం పట్ల ఆమె తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేశారు.



# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నిజాంసాగర్, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలోని మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు స్పష్టం చేశారు. ఆయన సోమవారం నిజాంసాగర్ ప్రాజెక్టులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కొరకు పంపిణీ చేసిన ఉచిత చేప పిల్లలను నిజాంసాగర్ మహమ్మద్ నగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి కరువై మత్స్యకారులు పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారని, ఈ వలసలను నివారించి వారికి గ్రామాలలోనే ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి వారికి గ్రామాలలోని ఉపాధి కల్పిస్తున్నారు అన్నారు. గుప్పెడు చేప పిల్లల పంపిణీతో మత్స్యకారులలో ప్రభుత్వం గుండె ధైర్యాన్ని పెంచిందని వారి జీవితాల్లో వెలుగును నింపాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా నిజాంసాగర్ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా తాను పని చేస్తున్నానని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు సాగుదామని ఆయన పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏలే. మల్లికార్జున్, అనీష్ పటేల్,మల్లయ్య గారి ఆకాష్,రాము రాథోడ్,గజ్జల కిరణ్,గౌస్ పటేల్,చిట్యాల నారాయణ,సంకు లక్ష్మయ్య,జిల్లా మత్స్యకారుల అధికారి త్రిపతి, తహసిల్దార్ బిక్షపతి, ఎంపిడిఓ గంగాధర్, జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ, ప్రాజెక్టు మత్స్యకరుల అధ్యక్షుడు బొయి రాములు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి



కల్వకుర్తి నవంబర్ 18 (వుద యం ప్రతినిధి ) రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు సోమవారం కల్వకుర్తి పట్టణంలో పలు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. వెల్దండ మండల ఐకెపి కార్యాలయంలో కోడిపిల్లలను లబ్ధిదారులకు పంపిణీ చేసినారు. అనంతరం మార్చల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్లను అందజేశారు మరియు మార్చాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు మరియు సంజాపూర్ – మార్చాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. అనంతరం కడ్తాలకు చెందిన ఇద్దరు యువకులు నిన్న రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం మరియు మాడ్గుల మండలం నాగిల్లలో ఇరువురు కొట్టుకొని చనిపోయిన విషయం తెలిసి వారి మృత దేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశీలించారు. పొల్యూషన్ కమిటీ మెంబర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# లక్షలు వెచ్చించినా పట్టణంలో కానరాని పచ్చదనం

## -పట్టణంలో ఎక్కడా కనిపించని హరితహారం చెట్లు
## -పట్టణ వాసులకు కరువైన చెట్ల నీడ
## -హనుమాన్ గడ్డపై తుమ్మ చెట్లు
## -కానరాని హరిత హారం చెట్లు





ధర్మపురి,నవంబర్18(వుదయం విలేఖరి):ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలో లక్షలు వెచ్చించినా హరిత హారం చెట్లు కానరావడం లేదు.గతంలో పట్టణ వ్యాప్తం గా చెట్ల నీడన ప్రజలు భక్తులు సేద తీరే వారు.ఇప్పుడు మాత్రం పరిస్థితి మారింది.చెట్ల సంరక్షణ గాలికి వదిలేయడం తో చెట్లు వాడిపో తున్నాయి. పట్టణములో హనుమాన్ గడ్డ ఆలయ పరిసరాలు తుమ్మ చెట్లు మొలిచాయి. హరితహారం చెట్లు ఆ గడ్డపై అగుపించడం లేదు.వివరాల్లోకి వెళితే..ఆధ్యాత్మిక క్షేత్రంగా ఖ్యాతిగాంచిన ధర్మపురి పట్టణంలో స్థానిక మున్సిపల్ వారు 2021 - 22 లో హనుమాన్ గడ్డపై చిట్టడివి పేరుతో వందలాది మొక్కలు ( హరితహారం ) నాటినట్టు వివరిస్తు న్నారు. ప్రస్తుతం అక్కడ ఎలాంటి హరితహారం మొక్కలు లేవు. అక్కడ తుమ్మ చెట్లు ఏపుగా పెరిగాయి. గడ్డపై ఉన్న హనుమాన్ ఆలయానికి భక్తులు వెళ్లడానికి భయపడుతున్నారు.గతంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా బారీ వృక్షా లుండేవి. రోడ్ల వెడల్పు, అభివృద్ధి పనుల్లో బాగంగా వాటిని తొల గించారు. అప్పటి నుంచి పట్టణంలో పచ్చదనం కరవై భక్తులు, స్థానికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. డివై డర్ల మధ్య పచ్చదనం పెంపొందించాలని లక్షలాది రూపాయల వ్యయంతో మొక్కలను నాటారు. సంరక్షణను ఏమాత్రం పట్టించు కోకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు. పట్ట ణంలో నంది నుంచి గాంధీ, గాంధీ నుంచి పటేల్, పటేల్ నుంచి వివేకానంద కూడలి, వివేకానంద కూడలి నుంచి అంబేద్కర్ కూడలి వరకు గతంలో వందకు పైగా భారీ వృక్షాలుండేవి. వీటికింద స్థానికులు, భక్తులు సేదతీరే వారు. ఒకప్పుడు ఈ చెట్ల నీడ కిందనే ఆర్టీసీ బస్టాండు, కూరగాయల మార్కెట్ ఉండేది. నీడతో పాటు, భూగర్భ జల సంరక్షణకు ఇవి ఎంతో తోడ్పాటు అందించేవి. గతంలో ధర్మపురి పట్టణంలో ఎక్కడ బోరువేసినా కేవలం60 అడుగుల లోతుతోనే నీటి ఊట లభ్యమయ్యేది. పదేళ్లుగా 500 అడుగుల లోతులో బోరువేసినా నీరు లభించడం లేదు. వృక్షాల సంరక్షణ చేపట్టక పోవడంతోనే ఈ దుస్థితి తలెత్తిందని స్థానికులు ఆవేదన చేస్తున్నారు. 4 లక్షలు ఖర్చు చేసినా పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమంలో గత ఏడాది ? 4 లక్షల వ్యయంతో వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, సుమారు 32వేల మొక్కలు నాటినట్టు సమాచారం.క్షేత్ర స్థాయి లో మొక్కల పెంపకంపై మున్సిపల్ అధికారులు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు వినిపిస్తు న్నాయి.ఈ పథకం ఇప్పటి వరకు మొక్కలను నాటి నట్లు రికార్డుల చెబుతున్నా.వీటిని సంరక్షించేందుకు, నీటిని పోసేం ట్రీగార్డులను ఏర్పాటు చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు వ్యయం చేసినట్టు రికార్డులో నమోదు చేసినట్టు సమాచారం. సమీకృత మార్కెట్, గోదావరి తీర ప్రాంతా నేటికి మొక్కలను నాటలేదు.

# పంట వ్యర్ధాలను కాల్చవద్దు'



మెదక్, ( 2024 నవంబర్ 18 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండలం కోనాపూర్ రైతులకు వరి పంట వ్యర్ధాలను కాల్చకుండా భూమిలో కలియ దున్నాలని అవగాహన కల్పించడం జరిగింది. రామయంపేట మండల వ్యాప్తంగ 70 శాతం వరి కోతలు పూర్తయినాయి. రైతులు పంట కోతలు పూర్తయిన తర్వాత వరి పంటలో మిగిలిన అవశేషాలను అక్కడక్కడ తగలబెట్టడం గమనిస్తున్నాము. ఈ విధంగా చేయడం వలన భూమిలో ఉన్న ఉపయోగకరమైన మరియు పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు, వానపాములు చనిపోవడమే కాకుండా సేంద్రియ కర్బనం కూడా దెబ్బతింటుంది. ఈ విధంగా తగలబెట్టడం ద్వారా వాతావరణ కాలుష్యం పెరగడంతోపాటు భూమి యొక్క భౌతిక స్థితి కూడా దెబ్బతింటుంది. నీటిని నిలుపుకునే శక్తిని కోల్పోతుంది కావున రైతు సోదరులు పంట అవశేషాలు తగలబెట్టకుండ భూమిలో కలియదున్నాలి. ఇలా చేయటం వలన భూమిలో సేంద్రియ కర్బన పదార్థం పెరిగి నేల గుల్లబారుతుంది. నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెరగడం ద్వారా పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు వాన పాముల సంతతి పెరుగుతుంది తద్వారా పంట దిగుబడి పెరిగే అవకాశం ఉంది. నీటిని నిలుపుకునే శక్తిని పెరగడం ద్వారా రైతులు తక్కువసార్లు పంటకు నీటిని ఇవ్వవచ్చు వరి పంటలో ఒక ఎకరంలోని పంట అవశేషాలను నేలలో కలియదున్నడం ద్వారా 36.8 శాతం కార్బన్, నత్రజని 1 శాతం , భాస్వరం 0.06 శాతం భూమిలో కలుస్తుంది. అదే విధంగా ఒక ఎకరంలోని వరి పంట అవశేషాలను కాల్చడం ద్వారా 920-1380 కేజీల సేంద్రియ కర్బనం, 25-37.5 కేజీల నత్రజని, 1.5 -2.25 కేజీల భాస్వరం , 62.5-93.75 కేజీల పొటాష్ గాలిలో కలిసిపోతుంది. కేవలం స్థూల పోషకాలే కాకుండా సుక్ష్మ పోషకాలు కూడా దెబ్బతింటాయి కావున రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియ దున్నడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వరి పంటలో వచ్చే వ్యర్థాలను కాల్చడం ద్వారా వాతావరణ కాలుష్యం జరుగుతుంది కాలుష్య దుష్ప్రభావా కారకాల వల్ల ప్రజల యొక్క ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది ముఖ్యంగా శ్వాస సంబంధ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్న నేపధ్యంలో రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా నేల లో కలియదున్నాలి నేలలో కలియ దున్నిన పంట వ్యర్ధాలు త్వరగా కుల్లిపోవడానికి 50 కేజీల సింగిల్ సూపర్ ఫాస్పేట్, 15 కేజీల యూరియాను వేసుకున్నట్లయితే త్వరగా కుళ్ళిపోయి సేంద్రియ కర్బన పదార్థంగా మారే అవకాశం ఉంది అదేవిధంగా వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని పంట వ్యర్థాలపై చల్లి కల్టివేటర్ తో గాని రోటవేటర్ తో గాని కలియ దున్నినట్లయితే వేగంగా కుళ్ళిపోయి సేంద్రియ కర్బన పదార్థంగా మారే అవకాశం ఉంది కాబట్టి రైతులు పంట వ్యర్థాలను కాల్చవద్దని వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ తెలిపారు.

# ముందస్తు అక్రమ అరెస్టులు సరికాదు




కాసిపేట నవంబర్ 18 (వుదయం విలేకరి) ముందస్తు అక్రమ అరెస్టుల పై మండిపడ్డ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజిమెరా తిరుపతి నాయక్ సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఇంచార్జ్ కి వినతి పత్రం ఇవ్వాలని సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ ప్రకటిస్తే జిల్లాలలో ఉన్న సేవాలాల్ సేన నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం చాలా సిగ్గుచేటని మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం లోని గిరిజన ప్రాంతాల భూములను లాక్కోవాలని చూస్తున్న ప్రభుత్వం కుట్రను తిప్పి కొడతాం అని అన్నారు వ్యవసాయం చేసుకొని బతికే గిరిజన రైతుల భూముల జోలికి వస్తే సేవాలాల్ సేన ఉద్యమిస్తదని అన్నారు ఫార్మా కంపెనీ పేర్లతో అగ్రవర్ణాల భూములు పక్కనపెట్టి అమాయక ప్రజల గిరిజన లంబడ భూములను లాక్కోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు ఈ గొడవలకు ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రభుత్వం తలుచుకుంటే ఈ గొడవలు వెంటనే ఆగిపోతాయి కానీ రాజకీయం చేయాలని చూస్తున్నారని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల తదితర గ్రామ గిరిజన రైతుల జోలికి వెళ్లకూడదని రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తే ఈ గొడవలు అన్నీ వెంటనే సద్దు మనుగుతాయని ఆయన అన్నారు అలా కాకుండా గిరిజన రైతులపై రాజకీయం చేయాలని చూస్తే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు ఎంపీల మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు వెంటనే భేషరతుగా రాష్ట్రంలో సేవాలాల్ సేన ముందస్తు అక్రమ అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని అదేవిధంగా బాధిత గిరిజనుల పై వేసిన కేసులను కొట్టేసి జైల్లో ఉన్న వారిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు

# తల్లి కష్టానికి ప్రతిఫలం.. ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అక్క, తమ్ముడు



మెదక్, ( 2024 నవంబర్ 18 వుదయం ప్రతినిధి : రెక్కల కష్టంతో ఉన్నత చదువులు చదివిన అక్క, తమ్ముడు ఉద్యోగాలు సాధించి ఆమె శ్రమకు ప్రతిఫలం అందించారు. తల్లి రెక్కల కష్టంతో ఉన్నత చదువులు చదివిన అక్క, తమ్ముడు ఉద్యోగాలు సాధించి ఆమె శ్రమకు ప్రతిఫలం అందించారు. కంటికి రెప్పలా కాచుకునే తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు. అయినా గుండెధైర్యం చేసుకున్న ఆ తల్లి తన ఇద్దరు పిల్లలను కష్టపడి చదివించింది. తల్లి కష్టాన్ని వమ్ము చేయకుండా కసిగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. వివరాలు ఇలా ఉన్నాయి... రామాయంపేట మండలం దొంగల ధర్మారం గ్రామానికి చెందిన వివాహిత పరం జ్యోతి 2 సర్కారు ఉద్యోగాలకు ఒకేసారి ఎంపికైంది. గ్రూప్ - 4 లో ఆమె ఓపెన్ కేటగిరీలో రెవెన్యూలో ఉద్యోగం సాధించింది. అంతకుముందు ఎస్ జి టి జాబ్ పొందింది. ఆమె సోదరుడు చైతన్య ప్రసాద్ ఏ ఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించగా, అమ్మ శోభారాణి ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తుంది. పిల్లలిద్దరూ ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటంతో ఆ తల్లి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. బంధువులతో పాటు స్థానికులు వారిని అభినందిస్తున్నారు.

# వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పై గిరిజనల ఆధ్వర్యంలో మహాధర్నాలో

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



రాయపర్తి నవంబర్ 18 (వుదయం ప్రతినిధి ): మండల కేంద్రంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై గిరిజన ఆధ్వర్యంలో ధర్నాకు రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ గిరిజన రైతు కుటుంబలకు న్యాయం చేయాలనీ రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మునావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన లు భారీ ధర్నా చేసి బాధిత కుటుంబలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు.కొడంగల్ నియోజకవర్గం లగచర్ల లో ఫార్మసిటీ భూమి సేకరణ లో భాగంగా అన్యాయంగా గిరిజనులభూమినిలక్కోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేసి, అక్కడ విఫలం అయి అమాయక గిరిజనుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ,అక్కడ బాధ్యుల పైన ఎస్సి, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించరు.ఈ ధర్నా కార్యక్రమం లో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ , బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, బిల్లా సుధీర్ రెడ్డి , మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు మండల ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, కంది ప్రభాకర్, చిన్నాల ఉప్పలయ్య, చందు రాము, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కొనుగోలు కేంద్రం నిర్వహకులు..!



మెదక్, ( 2024 నవంబర్ 18 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో తూకంలో మోసాలకు పాల్పడుతూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదేంటని ప్రశ్నించిన రైతుల పట్ల నిర్వాహకులు దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు కొందరు అంటున్నారు. సన్న రకం ధాన్యం జాలి పట్టి తూకం వేయాల్సి ఉండగా పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో జాలి మిషన్ లేకపోవడం విడ్డూరంగా ఉంది. దీంతో రైతులు ఒక్క బస్తాకు సుమారు రెండు కిలోల వరకు ధాన్యం నష్టపోతున్నారు. 41.300 గ్రాముల తూకం వేయాల్సింది ఉండగా 43.300(రెండు కిలోలు) అదనంగా తూకం వేస్తూ నిర్వాహకులు రైతులను దోచుకుంటున్నారని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అంటున్నారు. కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న మోసాన్ని గుర్తించిన ఒక రైతు ఇదేమిటని ప్రశ్నించగా తక్షణమే సగంలో ఆ రైతుకు సంబంధించిన కొనుగోలును నిలిపివేయాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సీఈవో హుకుం జారీ చేశారు. ఒక్క రైతు నుంచి ఒక్కో సంచిలో సుమారు రెండు కిలోలు అంటే వందల మంది రైతుల... నుంచి కొన్ని వేల కిలోల ధాన్యం మోసం చేస్తున్నారని అర్థమవుతుంది. ఇట్టి విషయమై సంబంధిత సీఈఓ ను వివరణ కోరగా సీఈఓ కు బదులుగా సంబంధిత ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నార్సింగి లోని కొందరు కీలక వ్యక్తులు సమాధానం చెబుతున్నారు. రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కలిసి మోసాలకు పాల్పడుతున్నారని..... ఇట్టి విషయంపై వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

# గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలి...

**ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరైన సౌకర్యాలు కల్పించాలి.. జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్**



నవంబర్:18/11/2024 వుదయంపినపాక నియోజకవర్గ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు వేగవంతంగా చేయాలని,గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్జితేశ్వి పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పినపాక మండలంలో ఆకస్మికంగా పర్యటించి ప్రస్తుత వానాకాలం రైతులు పండించిన ధాన్యం సేకరణ చేయుచున్న ప్రభుత్వ ఏజన్సీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పినపాక మండలము ఉప్పాక గ్రామములో డిసియంస్ ద్వారా నిర్వహిస్తున్నటువంటి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి నాణ్యతా ప్రమాణాలను అనగా తేమ శాతము చూసే యంత్రము తో స్వయంగా ధాన్యాన్ని తన చేతులతో తీసుకుని మిషన్ లో పోసి స్వయంగా తనిఖీ చేశారు. పేడిఅస్క్ రిమూవర్ తో బియ్యాన్ని వేరు చేసి అందులో సరియైన బియ్యపు గింజని పొడవు వెడల్పుని కెర్నర్ కేలిఫర్తో కొలిచి సన్నరకాల పరిధిలోకి వస్తుందా రావటంలేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులకు అనేక సూచనలు సలహాలు యిచ్చి అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్ణయించినటువంటి కనీస మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అదనముగా కల్పిస్తున్నటువంటి బోనస్ ఐదు వందల రూపాయలను రైతులు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు. అనంతరంపినపాక గ్రామములో నిర్వహిస్తున్నటువంటి పిఎసియస్ కేంద్రాన్ని పరిశీలించారు. స్థానిక ఏఈఓ లు నాణ్యతా ప్రమాణాలు ముందుగానే రైతుల పొలాల్లోనే పరిశీలించాలాన్నారు. నాణ్యతా ప్రమాణాలు వచ్చిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రానికి పంపవలసినదిగా ఏఈఓ లను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడవలసినదిగా అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం పాడైపోకుండా సరిపోను టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవలసినదిగా ఆదేశించారు. పేడీ క్లీనర్స్ సరిపోను ఉండేట్లు చూడవలసినదిగా ఆదేశించారు. రైతులకు త్రాగునీరు సరఫరా చేవలసినదిగా ఆదేశించారు. టాగింగ్ చేసిన బిల్లులకు మాత్రమే వాహనాలు పంపవలసినదిగా ఆదేశించారు. అలాగే ఎ గ్రేడ్ రకాలకు ప్రత్యేకముగా వాహనాలలో పంపాలని, సన్నాలకు ప్రత్యేకముగా వాహనాలు ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించినారు. సాదారణ రకాలు ప్రత్యేకముగా వాహనాలు ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించినారు. ఈ కార్యక్రమములో జిల్లా సహకార అధికారి కుర్షీద్ అహ్మద్, డి.సి.యం.స్. మేనేజర్, సిబ్బంది, ఎడిఎ బి. తాతారావు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ , తహసిల్దార్ నరేష్ , వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మండల పంచాయితి అధికారి వెంకటేశ్వరరావు, ఎ.పి.యం.ఐ.కె.పి జ్యోతి , ఎపిఎం.ఇజియస్ వీరభద్ర స్వామి, సెక్రటరీలు, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా కార్తీక పూజలు



వెల్దండ నవంబర్ 16 (వుద యం ప్రతినిధి ) కార్తీక మాసం పురస్కరించుకొని మండల కేంద్రంలో ప్రారంభం నుండి నెలరోజులపాటు ప్రతినిత్యం వారి వారి గృహాల్లో భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు నిర్వహిస్తున్నారు శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో రామాచారి గృహంలో నిర్వహించిన కార్తీక పూజలు పెద్ద ఎత్తున భజన పరులు పాల్గొని భజన కీర్తనలతో పాడుతూ గ్రామంలోని తినకుండా భజనపరులు కీర్తనలు చెబుతూ వెళ్లి బుధార్పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీక పూజల తో తో ప్రతి ఒక్కరు భక్తి భావాలతో దైవ నామస్మరణలో మునిగిపోతున్నారు ఇలా ప్రతినిత్యం పోటీపడి వారి వారి గృహాల్లో కార్తీక పూజలు నిర్వహిస్తున్నారు భజన మండలి సభ్యులు రామాచారి,, వీరారెడ్డి, విజయేందర్ రెడ్డి, వజ్ర లింగం, సుధాకర్ రెడ్డి, వెంకటయ్య, మల్లేష్, నాగయ్య, కృష్ణయ్య, అంజయ్య,, దుర్గయ్య, రంగయ్య, శ్రీశైలం , తోపాటు మహిళా భజన మండలి సభ్యులు అరుణ, లక్ష్మి, పద్మ,, అనసూయమ్మ, భాగ్యమ తో పాటు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కాంగ్రెస్ సేవాదళ్ ఉత్సవాలను జయప్రదం చెయ్యండి

మెదక్, ( 2024 నవంబర్ 18 వుదయం ప్రతినిధి : ఈ నెల 20 బుధవారం రోజున హైదరాబాద్ గాంధీ భవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ 100 సంవత్సరాల ఉత్సవాలను జయప్రదం చేయాలని తెలంగాణ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ సోమవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గాంధీ భవన్లో నిర్వ హించనున్న కాంగ్రెస్ సేవాదళ్ వందేళ్ల ఉత్సవాల్లో మెదక్ జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు

## ముమ్మరంగా సమగ్ర సర్వే



మెదక్, ( 2024 నవంబర్ 18 వుదయం ప్రతినిధి : రామాయంపేట పట్టణంలో ఇంటింటి సమగ్ర సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. అందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇళ్ల వద్దకు వెళ్లి ప్రత్యేకంగా వివరాలు సేకరిస్తున్నారు. ముందుగా హౌస్ స్టిక్కర్ చేసి గుర్తించిన ఇళ్ల వద్దకు వెళ్లి సమగ్రంగా వివరాలు సేకరిస్తున్నారు. నేడు కేసీఆర్ కాలనీలో వివరాలు సేకరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఎన్యుమరేటర్లు కోరారు.

# సివిల్ సర్వీసెస్ పై విద్యార్థులకు అవగాహన



జన్నారం,నవంబర్ 18(వుదయం విలేఖరి) జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ హై స్కూల్,స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాలలో సివిల్ సర్వీసెస్ పై విద్యార్థులకు అవగాహన చేపట్టారు.
ఈ సందర్భంగా సోమవారం రోజున పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ప్రముఖ విద్యావేత్త నారోజు శంకర్ చారి ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో,ప్రణాళికాబద్ధంగా ఎలా ముందుకు సాగాలో వివరించారు.క్రమశిక్షణ, నిరంతర ప్రయత్నం,దేశ సేవ పట్ల ఆసక్తిని పెంపొందించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్లేట్ పాఠశాలల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి,ప్రిన్సిపాల్ షిరిన్ ఖాన్,శ్యామ్ లాల్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవలేబిల్ స్కీమ్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి.

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్.**

నవంబర్ 18 భూపాలపల్లి వుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కారల్ మార్క్స్ కాలనీ శ్రామిక భవన్లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం మహేందర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో సోషల్ వెల్ఫేర్ గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 19,వేల మంది దళిత పిల్లలు 6 వేల మంది గిరిజన పిల్లలు మొత్తం 25 వేల మంది పేద విద్యార్థులు రాష్ట్రంలో చదువుకుంటున్నారు. ప్రతి ఏటా చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 175 కోట్ల చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల చదువులకు కోతపడే అవకాశం ఉంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 8 నెలలు చెల్లించలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎడాది అవుతున్న ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థులు తమ చదువులు నష్టపోతున్నారు ప్రభుత్వ ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు పిల్లలకు వశతి



భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని తమ గోడును వెళ్లా బోసుకుంటున్నారు ఈ స్కీం కింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తడి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయి పడ్డ175 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ నిర్మల్ సురేష్ చందు రాజేందర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లోని కలను వెలికి తీయడానికి కళోత్సవ్



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 18(వుదయం ప్రతినిధి)
విద్యార్థిని విద్యార్థుల్లో ఉన్న కళను చాటి చెప్పడానికి కళోత్సవ్ ఉపయోగపడుతుందని మహాదేవపూర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. రాజిరెడ్డి అన్నారు సోమవారం జిల్లాస్థాయి కళా ఉత్సవ్ లో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం లో మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి ముద్దిరాల శివ నవదీప్ జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి ముద్దిరాల శివ నవదీప్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు సృజనాత్మకతను పెంచుతాయని విద్యార్థులు చదువుతోపాటు వివిధ రకాల కళల్లో ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

**నర్సంపేట పట్టణంలో నాలుగున్నర కోట్లు 14వ ఆర్థిక సంఘం నిధులు.**
**టి యు ఎఫ్ ఐ డి సి నిధులు ఒక్కో వార్డుకు కోటి 60 లక్షలతో అభివృద్ధి పనులు.**
**22 డివిజన్లో శంకుస్థాపన చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి.**



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 18.నర్సంపేట పట్టణం 22వ డివిజన్లో అభివృద్ధి పనులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో అంతర్గత రోడ్లు మురికి కాలువలు కల్వర్టులు నూతన నిర్మాణం కోసం 14వ ఆర్థిక సంఘం నిధులు నాలుగున్నర కోట్లు నిధులు,
టి యు ఎఫ్ ఐ డి సి. నిధులు 25 కోట్లు వేచించి పట్టణమంతా సుందరీకరణ చేస్తున్నామని పనులు త్వరితగతన పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలలో నిధుల కొరుతతో అభివృద్ధి జరగలేదని పట్టణంలో మురికి కాలువలు రోడ్లు శిథిలమైపోయాయని ప్రజలకు రవాణా సౌకర్యంతో పాటు మురికినీరు ఎక్కడికి అక్కడ పేరుకుపోయి పట్టణం దుర్గంధంతో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు శుభ్రంగా ఉంటాయని శుద్ధి చేసిన మంచినీటిని నిత్యం అందించేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు.
ఈ సందర్భంగా 15, 4, 6, 8, 9, 18 , 19, 20, 24 డివిజన్లలో శంకుస్థాపనలు చేసినారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ తో ఆరవ డివిజన్లో పాఠశాల భవనానికి భూమి పూజ చేసినారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్మన్ గుంటి రజనీకిషన్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీటర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, తక్కల్లపల్లి రవీందర్రావు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వేస్కో కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో





నవంబర్:18/11/2024 వుదయం పినపాక నియోజకవర్గం ప్రతినిధిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో ఉన్న ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న దామెర చావేజ్ మహిబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి వేస్కో కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో ప్రథమ బహుమతిని గెలుపొందినట్లు పాఠశాల కరస్పాండెంట్
బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న ప్రతి ఒక్కరిని చదువుతో పాటు వివిధ రంగాలలో ప్రతిభ కనబరచుటకు తరచూ శిక్షణలు ఇప్పిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగానే మహిబాదులో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో తమ విద్యార్థి దామెర చావేజ్ రాష్ట్రస్థాయి మొదటి బహుమతి గెలుచుకున్నందుకు ఎంతో గౌరవంగా ఉందని అని అన్నారు.
విద్యార్థుల ఎదుగుదలకు చదువుతోపాటు అన్ని రంగాలలో అగ్రభాగాన ఉంటేనే భవిష్యత్తులో ముందుకు వెళ్తారని అన్నారుతమ పాఠశాల విద్యార్థులు వివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తున్నారు అంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు ఉపాధ్యాయుల కృషి విద్యార్థినీ విద్యార్థుల పట్టుదల తో సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ప్రథమ బహుమతిని పొందిన చావేజ్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యానికేతన్ హై స్కూల్ పి ఈ టి ఎస్ బాలకృష్ణ, కరాటి మాస్టర్ కిరణ్ కృషిని కొనియాడారు.

# సమస్యలు పునరావృతం కాకుండా పనిచేయాలి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 18(వుదయం ప్రతినిధి)
ప్రజల ఫిర్యాదులు పునరావృతం కాకుండా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ 15 పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చట్టపరిధిలోని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుదారులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. ప్రజలకు చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

# జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 18(వుదయం ప్రతినిధి)
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం నిర్వహించిన రెండో రోజు గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రూప్-3 పరీక్షా కేంద్రాన్ని ఎస్పీ కిరణ్ ఖరే ఆకస్మికంగా సందర్శించి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు తగు సూచనలు చేశారు. గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో బందోబస్తు లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

# పలు ప్రజల సమస్యల మీద కలెక్టర్ కు వినతిపత్రం అందజేత.

**కుక్కలు, కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలి.**
**తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్.**

భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో కలెక్టర్ కు పలు ప్రజా ప్రయోజనాల అంశాల మీద వినతి పత్రం కలెక్టర్ కి తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఇవ్వడం జరిగింది.భూపాలపల్లి నుండి చెల్పూర్ వరకు గల రోడ్డు నేషనల్ హైవే రోడ్డు ఇరువైపులా గుంతలు పడడం జరిగింది దానికి గాను ప్రజలు వాహనాల మీద వెళ్లడం తీవ్ర ఇబ్బందులు పడుతూ ఎన్నో ప్రమాదాలకు గురవుతున్నారు కనుక సంబంధిత అధికారులను ఆదేశించి రోడ్డు మరమ్మతులు రోడ్డు బాగు చేపించాలని ఇటీవలే ఆ యొక్క రోడ్డు వేయడం జరిగింది నాణ్యత లేని రోడ్డు వేసి కాంట్రాక్టర్ వెళ్లారు మరొకసారి నాణ్యమైన రోడ్డు వేయించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది



భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు మరియు కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయి ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు కుక్కలు కోతులు వెంటబెడుతూ కరుస్తున్నాయి ప్రతిరోజు దావకానాల్లో కోతులు కుక్కలు 15 నుండి 30 మంది ని కరుస్తున్నాయి ఇటీవలే కుక్కకాటుకు మంజూరు నగర్ లో ఒక మహిళ మరణించడం జరిగింది వారి కుటుంబం వీధిన పడ్డారు కనుక వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి ప్రజలను కోతుల కుక్కల నుండి సురక్షితంగా ఉండేవిధంగా చూడాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ప్రజా ప్రయోజనాల కోసం వినతి పత్రం కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది .

# వాహనాల రుసుము వాసులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ కు ఫిర్యాదు

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 18(వుదయం ప్రతినిధి)కాళేశ్వరంలోని జాతీయ రహదారిపై రవాణా జరిగే వాహనదారుల వద్ద వాహనాల రుసుము వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తుడు వేకల మహేష్ సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పుణ్యక్షేత్రం అభివృద్ధి దృశ్య ప్రభుత్వం కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో కాళేశ్వరం ఆలయానికి వచ్చే వాహనాలకు పార్కింగ్ రుసుము



వసూలు టెండర్ నిర్వహించిందని ఆ టెండర్ లో నెగ్గిన వారు కాళేశ్వరం వచ్చే వాహనాలకే రుసుము వసులు చేయాలి అంతే కాకుండా గ్రామ పంచాయతీ పరిధిలోనే రుసుము వసూలు చేయాలి అలా కాకుండా జాతీయ రహదారి పైన ఇసుక లారీలకు ఇతర భారీ వాహనాలు కు రుసుము వసూలు చేస్తున్నారని ప్రజావాణిలో కలెక్టర్ కి పిర్యాదు పత్రం అందజేసినట్టు తెలిపారు స్పందించిన కలెక్టర్ నిభందనలకు అతిక్రమించి రుసుము వసూల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హామీ హామీ ఇచ్చినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

# మంత్రిపై ఆరోపణలు చేస్తే చల్ల కు ప్రజల్లో ఆదరణ [redacted]





జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 18((వుదయం ప్రతినిధి)రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు పై ఆరోపణలు చేస్తే ప్రజల ఆదరణ లభించేదనే విషయం కాటారం పిఎసిఎస్ మాజీ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి గ్రహించాలని శ్రీధర్ బాబు పై శీను బాబు పై ఇలాంటి ఆరోపణలు చేయవద్దని మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అశ్రర్ ఆహేమ్మద్ ఖురేషి కాంగ్రెస్ పార్టీ లెంకలగడ్డ మైనారిటీ గ్రామ శాఖ అధ్యక్షుడు వలి హైదర్ లు సోమవారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత అని నిరాధారమైన అనుచితమైనవి ఆరోపణలు చేసిన కాటారం మండలానికి సంబంధించిన చల్ల నారాయణరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు మంథని నియోజకవర్గం లో శ్రీధర్ బాబు వారి సోదరులు శీను బాబు వారి వ్యక్తిత్వాలు ఏంటో మంథని నియోజవర్గ ప్రజలందరికీ తెలుసు అని కేవలం నారాయణ రెడ్డి కుట్రపూరితంగానే కుట్ర పన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చల్ల ఉన్నది ఎప్పుడు? కాంగ్రెస్ పార్టీని వీడి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నాయి మరీ ఇన్ని సంవత్సరాలలో పుట్ట మధు పక్కకే ఉన్నావు కదా అప్పుడు ఎందుకు చెప్పలేదు గతంలో అధికారంలో ప్రభుత్వం మీదే ఉంది కదా విచారణ జరిపిస్తే అయిపోవు కదా అని ప్రశ్నించారు. ఆనాడు లేని సోయి ఇప్పుడు ఎలా వచ్చింది అని మండిపడ్డారు ఒకవేళ నువ్వు చేసే ఆరోపణలు నిజమైతే కాంగ్రెస్ పార్టీ వీడిన వెంటనే ఎందుకు చెప్పలేదుఅని ప్రశ్నించారు నీలా నీచమైన ఆలోచనలు మంత్రి శ్రీధర్ బాబుకు రావని మా నాయకుడు అభివృద్ధి సంక్షేమం ఆలోచన తప్ప మర్డర్లు చేయించాలని నైజం కాదు అని అన్నారు. ఈ ప్రాంతంలో అలజుడులు సృష్టించే విధంగా కొద్ది మంది ఉన్నా కూడా శాంతితో ఉండాలనే భావన తోటి కాంగ్రెస్ పార్టీలో మంత్రి శ్రీధర్ బాబు తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు శ్రీధర్ బాబు శ్రీను బాబు అడుగుజాడల్లో నడుస్తా అని అన్నారు నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో శ్రీధర్ బాబు చల్లని చూపుతో అంచలంచలుగా ఎదిగి నాలుగైదు పర్యాయాలు పదవులు అనుభవించి నేడు మంత్రి శ్రీధర్ బాబు పై నినాదరమైన ఆరోపణలు చేయడం సరికాదని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఆదరణ పొందడం కోసమే శ్రీధర్ బాబు పై చల్ల ఆరోపణలు చేస్తున్నారని నారాయణ రెడ్డి చేసిన ఆరోపణలకు ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని అన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 18(వుదయం ప్రతినిధి)ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి నటువంటి దరఖాస్తులు రావడం జరుగుతుందని

అట్టి దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. నేడు జిల్లా నలుమూలల నుండి 52 మంది ప్రజావాణిలో తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

లక్షెట్టిపేట నవంబర్ 18:( వుదయం ప్రతినిధి ): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులను బోధించటానికి, జేయల్ మ్యాథమెటిక్స్ పోస్ట్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ బి ఈడి, మాథ్స్ మెథడాలజీ అర్హత ఉన్నటువంటి మహిళా అభ్యర్థుల నుండి, 5, 6, 7 తరగతుల విద్యార్థులకు బోధించడానికి ఎమ్మెస్సీ/బీ ఎస్సీ మ్యాథమెటిక్స్ బి ఈడి, మ్యాథ్స్ మెథడాలజీ కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.తేదీ 20 నవంబర్ 2024 న తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ సర్టిఫికెట్లతో ఉదయం 10:00 గంటలకు కళాశాలలో డెమో కొరకు హాజరు కావచ్చు. ప్రతిభ కలిగిన వారు ఎంపిక చేయబడతారు.జూనియర్ లెక్చరర్ గౌరవ వేతనం నెలకు గాను రూ. 23,200/-, టీజీటీ గౌరవ వేతనం రూ. నెలకు గాను రూ. 18,200/- ఇవ్వబడుతుంది. ఆసక్తి కలిగిన వారు ఎంపిక చేయబడిన వారు సొసైటీ నియమ నిబంధనల ప్రకారం పని చేయాల్సి ఉంటుందని తెలిపారు.




# బిజినెస్





## హాల్‌మార్కింగ్ లేని బంగారు

### ఆభరణాలపై కేంద్రం కీలక ప్రకటన..!

దేశవ్యాప్తంగా చాలాచోట్ల హాల్‌మార్కింగ్ లేని బంగారు ఆభరణాలను చాలాచోట్ల విక్రయాలు సాగుతున్నాయి. తాజాగా పలు రాష్ట్రాల్లోని 18 జిల్లాల్లో హాల్‌మార్కింగ్ లేని బంగారు ఆభరణాలను విక్రయించబోమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. హాల్‌మార్కింగ్ రూల్ జూన్ 23, 2021 నుంచి అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ.40 కోట్ల బంగారు ఆభరణాలు హాల్‌మార్క్ అయ్యాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వం వివిధ దశల్లో హాల్‌మార్క్ అమలు చేస్తూ వస్తున్నది. అయితే, కల్తీ ఆభరణాల బారి నుంచి రక్షించేందుకు భారత ప్రభుత్వం ఇప్పుడు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో హాల్‌మార్కింగ్ ఆభరణాల నియమాన్ని అమలు చేస్తోంది. ఈ రూల్ దేశంలో 23 జూన్ 2021లోనే రూపొందించింది. కానీ, వివిధ జిల్లాల్లో దశలవారీగా అమలు చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్, బీహార్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కేరళ, ఒడిశా, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ 18 జిల్లాల్లో అమలు చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో ఇలాంటి 361 జిల్లాలున్నాయి. ఇక్కడ హాల్‌మార్కింగ్ లేని నగలు విక్రయించరు. దేశంలోని ఆభరణాల రిజిస్ట్రేషన్‌పై ప్రభుత్వం ప్రస్తుతం కసరత్తు చేస్తోంది. దేశంలో నమోదైన నగల వ్యాపారుల సంఖ్య సైతం మునుపటితో పోలిస్తే చాలా పెరగడానికి ఇదే కారణం. గతంలో రిజిస్టర్ అయిన నగల వ్యాపారుల సంఖ్య 34,647 ఉండగా.. ఇప్పుడు ఈ సంఖ్య 1,94,039కి పెరిగింది. హాల్‌మార్కింగ్ కేంద్రాల సంఖ్య కూడా 945 నుంచి 1,622కి పెరిగింది. మీరు కొనుగోలు చేసే ఆభరణాలపై హాల్‌మార్క్ ఉంటే.. అది నిజమైనా హాల్‌మార్కింగ్ అవునా? కదా? అనే అనుమానం ఉంటే.. బీఐఎస్ మొబైల్ యాప్ ద్వారా గుర్తించేందుకు వీలుంది. ఈ యాప్‌ని సహాయంతో కస్టమర్ హాల్‌మార్క్ బంగారు ఆభరణాల ప్రామాణికతను ధ్రువీకరించుకోవచ్చు. ఫేక్ అని తేలితే బీఐఎస్ మార్క్ దుర్వినియోగంపై సైతం ఫిర్యాదులు చేయొచ్చు.

## డాలర్‌తో పోల్చితే డేంజర్ జోన్‌లో రూపాయి

ఈ సంవత్సరం చివరి నాటికి డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ మరింత బలహీనపడవచ్చని ఆర్థిక నిపుణులు అంటున్నారు. డాలర్ బలపడటం, చైనా కరెన్సీ యువాన్ బలహీనపడటం వల్ల స్థానిక కరెన్సీ ఒత్తిడిలో ఉండవచ్చని చెబుతున్నారు. ఈ క్రమంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ రూపాయికి మద్దతు ఇవ్వడానికి కరెన్సీ మార్కెట్లో చురుకుగా ఉంటుందని భావిస్తున్నారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ప్రకారం ఈ సంవత్సరాంతానికి రూపాయి డాలర్‌కు 85 స్థాయిని తాకవచ్చన్నారు. గురువారం నాడు రూపాయి 84.41 వద్ద ముగిసింది. కరెన్సీ మార్కెట్ శుక్రవారం మూసివేయబడింది. నవంబర్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి ఇప్పటికే 0.33 శాతం క్షీణించింది. సెప్టెంబరు వరకు చాలా వరకు స్థిరంగా ఉన్న స్థానిక కరెన్సీ, U S ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు, U Sలో డొనాల్డ్ ట్రంప్ విజయంతో రేటు తగ్గింపు తర్వాత ఒత్తిడి మొదలైంది. తక్కువ బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ మిగులు డాలర్‌ను బలోపేతం చేస్తాయని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ గౌరా సేన్ గుప్తా అన్నారు. యువాన్ బలహీనపడటం వల్ల 2025 ఆర్థిక సంవత్సరంలో రూపాయిపై ఒత్తిడిని ఉంటుందన్నారు.

అక్టోబరు నుంచి నవంబర్ 8 వరకు రూపాయి క్షీణత వేగాన్ని పరిమితం చేయడానికి RBI $ 15.5 బిలియన్ల నికర విక్రయాన్ని చేసింది. నవంబర్ 8తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారక నిల్వలు 675.7 బిలియన్ డాలర్లకు తగ్గాయి. రూపాయి పతనాన్ని ఆపడానికి, కరెన్సీ మార్కెట్‌లో RBI $ జోక్యం చేసుకుంది. ఈ క్రమంలో గత ఆరు వారాల్లో విదేశీ మారక నిల్వలు 29 బిలియన్ డాలర్లు తగ్గాయి. విదేశీ మారకపు మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం సాధారణం కంటే ఎక్కువగా ఉందని, డాలర్లను




విక్రయించడం ద్వారా రూపాయికి సెంట్రల్ బ్యాంక్ మద్దతునిస్తుందని మార్కెట్ పార్టిసిపెంట్లు చెబుతున్నారు. మరోవైపు విదేశీ మారకపు మార్కెట్‌లో సెంట్రల్ బ్యాంక్ జోక్యం అసాధారణమైన అస్థిరతను నిరోధించడమేనని,

పరిమితిని లక్ష్యంగా చేసుకోలేదని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇటీవల చెప్పారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 84.50 స్థాయిలో పరీక్షించబడుతుందని బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ ఎకనామిస్ట్ మదన్ సబ్నవిస్ అన్నారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత డాలర్ బలపడటం, విదేశీ ఇన్వెస్టర్ల ఉపసంహరణ సహజమేనని గుర్తు చేశారు. రూపాయి 84 స్థాయిని దాటిన తర్వాత పరిమిత జోక్యాన్ని చూశామన్నారు. కాబట్టి RBI $చర్యలు కూడా కీలకమని ప్రస్తావించారు. నవంబర్‌లో ఇప్పటివరకు 10 సంవత్సరాల U S బాండ్లపై రాబడి 20 బేసిస్ పాయింట్లు పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు డాలర్‌తో రూపాయి మారకం విలువ 1.2 శాతం క్షీణించగా, ఈ ఏడాది రూపాయి 1.5 శాతం బలహీనపడింది.

## క్షణాల్లోనే లక్షల కోట్లు హాం ఫట్

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం (నవంబర్ 18) భారీ నష్టాలతో మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలు మొత్తం దిగువకు పయనిస్తున్నాయి. ప్రారంభ ట్రేడింగ్‌లో అన్ని సూచీలు గ్రీన్‌లో ప్రారంభమయ్యాయి. కానీ ఆ తర్వాత సెన్సెక్స్, నిఫ్టీ ఎరుపులోకి జారుకున్నాయి. దీంతో మిగతా సూచీలు కూడా రెడ్‌లోకి మారాయి. ఈ నేపథ్యంలో ఉదయం 9.53 నిమిషాల నాటికి సెన్సెక్స్ 421 పాయింట్ల నష్టంతో 77,159



స్థాయిలో ఉండగా, నిఫ్టీ 137 పాయింట్లు తగ్గి 23,396 పరిధిలో ఉంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 68 పాయింట్లు లాభపడి 50,249 స్థాయిలో ఉండగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 152 పాయింట్లు నష్టపోయింది. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల్లోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. ప్రారంభ ట్రేడింగ్‌లో మెటల్, ఆటో రంగ షేర్లు మంచి వృద్ధిని నమోదు చేశాయి. హిందాల్కో 4% కంటే ఎక్కువ పెరిగింది. హీరో మోటోకార్ప్, ఎన్‌టీపీసీ, కోల్ ఇండియా, బీఈఎల్ అత్యధిక వృద్ధిని నమోదు చేశాయి. డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్, బ్రిటానియా, గ్రాసిమ్, విప్రోలు అత్యధికంగా క్షీణించాయి దేశీయ స్టాక్ మార్కెట్లు చాలా కాలం తర్వాత క్షీణించాయి. దాదాపు ఒకటిన్నర నెలలుగా మార్కెట్‌లో విక్రయాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బెంచ్‌మార్క్ సూచీలైన బీఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ గరిష్ట స్థాయి నుంచి 9 నుంచి 10 శాతం పడిపోయాయి. గత వారం నిఫ్టీ 200 రోజుల నగటు కంటే దిగువకు పడిపోయింది. ఇక ఈ వారం కూడా నెగిటివ్ ట్రిగ్గర్లతోనే ప్రారంభం అవుతుండటం ఆందోళన కలిగించే అంశమని చెప్పవచ్చు. అయితే గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ %జూూూ% భారత్‌పై అధిక రేటింగ్‌ను ఇచ్చింది. అమెరికాలో ట్రంప్ విజయం తర్వాత, బ్రోకరేజ్ చైనాకు బదులుగా భారతదేశ మార్కెట్‌ను మొదటి ఎంపికగా పేర్కొంది. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే రేట్లు తగ్గించడానికి తొందరపడదని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో వడ్డీ రేటు తగ్గింపును వాయిదా వేసే అవకాశం ఉండటంతో అమెరికన్ మార్కెట్లు భయపడ్డాయి. గత 2 రోజుల్లో డౌ 500 పాయింట్లు, నాస్‌డాక్ 550 పాయింట్లు పతనమయ్యాయి.



## మరిన్ని సీఎన్‌జీ మోడళ్లు

గ్రామీణ, పట్టణ విపణుల్లో సీఎన్‌జీ ఇంధనంతో నడిచే కార్లకు గిరాకీ పెరుగుతోందని హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌ఎంఐఎల్) పూర్తి కాల డైరెక్టర్, సీఓఓ తరుణ్ గార్గ్ వెల్లడించారు. ప్రస్తుతం తాము సీఎన్‌జీతో నడిచేలా గ్రాండ్ ఐ10 నియోస్, ఆరా, ఎక్స్‌టర్ మోడళ్లను విక్రయిస్తున్నట్లు తెలిపారు. 2021-22లో హ్యుందాయ్ దేశీయ విక్రయాల్లో సీఎన్‌జీ మోడళ్ల వాటా 9.1% కాగా, 2023-24 కల్లా 11.4 శాతానికి పెరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్-అక్టోబరులో ఈ వాటా 12.8 శాతానికి చేరిందన్నారు. గిరాకీ పెరుగుతున్నందున, సీఎన్‌జీ మోడళు మరిన్ని విడుదల చేస్తామని వివరించారు. 'ప్రస్తుతం భారత్‌లో 7,000కు పైగా సీఎన్‌జీ స్టేషన్లు ఉన్నాయి. 2030 నాటికి ఇవి సుమారు 17,500కు చేరే అవకాశం ఉంద'ని తరుణ్ తెలిపారు. సీఎన్‌జీ వాహన విక్రయాలు పెంచుకునేందుకే హెచ్‌ఎంఐఎల్ డ్యూయెల్-సిలిండర్ వ్యవస్థ, విస్తారమైన బూట్ స్పేస్, అధిక ఇంధన సామర్థ్యంతో 'హై-సీఎన్‌జీ డ్యుయో'ను తన ఎక్స్‌టర్, గ్రాండ్ ఐ10 నియోస్ మోడళ్లలో పరిచయం చేసింది. అధిక మైలేజీ, భద్రత, బూట్ స్పేస్ కోరుకునే వినియోగదార్ల కోసం వీటిని తీసుకొచ్చింది. వీటి రాకతో అక్టోబరు మొత్తం విక్రయాల్లో సీఎన్‌జీ విభాగ వాటా 14.9 శాతానికి పెరిగిందని తరుణ్ వెల్లడించారు.

## టాటాల చేతికి పెగట్రాన్ ఐఫోన్ ప్లాంట్!

తమిళనాడు (చెన్నై)లోని ఐఫోన్ ప్లాంటును స్వాధీనం చేసుకునేందుకు తైవాన్ సంస్థ పెగట్రాన్‌తో టాటాలు ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. తమ తయారీ కార్యకలాపాలను చైనా నుంచి వెలుపలికి మళ్లించేందుకు ఐఫోన్ల సంస్థ యాపిల్, మన దేశాన్ని ఎంచుకుంది. అందువల్లే తైవాన్‌కు చెందిన కాంట్రాక్ట్ తయారీ సంస్థ పెగట్రాన్ మన దేశంలో ఐఫోన్లను రూపొందించేందుకు చెన్నైలో ప్లాంటు నిర్మించింది. ఇప్పుడా ప్లాంటులో మెజార్టీ వాటా స్వాధీనం చేసుకునేందుకు




పెగట్రాన్‌తో టాటా ఎలక్ట్రానిక్స్ ఒప్పందం చేసుకోవడమే కాక, సంయుక్త సంస్థను నెలకొల్పుతున్నట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. ఆ ప్లాంటులో 60% వాటాను స్వాధీనం చేసుకుంటున్న టాటా, రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుందని, 40% వాటా ఉండే పెగట్రాన్ ఇతర కార్యకలాపాలను నిర్వహించడంతో పాటు సాంకేతిక మద్దతును అందిస్తుందని సమాచారం. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయినందున, చైనా - అమెరికాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయనే భావన ఉంది. ఈ నేపథ్యంలో మనదేశం ఐఫోన్ల తయారీలో కీలకపాత్ర పోషించనుంది. ఇప్పటికే తైవాన్ సంస్థ విస్ట్రన్, కర్ణాటకలో నెలకొల్పిన ఐఫోన్ ప్లాంటును టాటా గతేడాది స్వాధీనం చేసుకుంది. తమిళనాడులోని హోసూర్‌లో మరో ఐఫోన్ ప్లాంటును టాటాలు నిర్మిస్తున్నారు. చెన్నై ప్లాంటు కూడా టాటాల చేతికి వస్తే, ఐఫోన్ల సరఫరాలో టాటాల పాత్ర మరింత అధికమవుతుంది. మనదేశంలో చూస్తే, మరో సంస్థ ఫాక్స్‌కాన్ మాత్రమే ఐఫోన్లు తయారు చేస్తోంది. గతేడాది ప్రపంచవ్యాప్త ఐఫోన్ల సరఫరాలో మనదేశ వాటా 12-14% కాగా, ఈ ఏడాది అది 20-25 శాతానికి పెరుగుతుందనే అంచనాలున్నాయి.

## వెలుగులోకి నయా యూపీఐ స్కామ్..

యూపీఐ పేమెంట్ సిస్టమ్స్ ద్వారా రెస్టారెంట్లను టార్గెట్ చేస్తూ జరుగుతున్న స్కామ్ గురించి మంగళూరుకు చెందిన ఓ హోటల్ వ్యాపారి సోషల్ మీడియాలో తన అనుభవాన్ని పంచుకున్నారు. తమ బిల్లు కంటే ఎక్కువ సొమ్ము పంపినట్టు చెప్పి తమ సొమ్మును రీఫండ్ చేయమని కోరతారు. సొమ్మును మళ్లీ యూపీఐ ద్వారానే రీఫండ్ చేయాలని మోసపూరిత క్యూఆర్ కోడ్స్‌ను పంపుతున్నారని ఆయన హెచ్చరించారు. మంగళూరు వ్యాపారి ఈ మోసం బారిన పడకుండా తృటిలో తప్పించుకున్నాడు. రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో హిందీ మాట్లాడే వ్యక్తి నుంచి కాల్ వచ్చిందని, అతను మొదట నూడుల్స్ అడిగాడు. కానీ మెనూలో అది లేదని నేను అతనికి తెలియజేయడంతో అతను ఐదు బిర్యానీలు ఆర్డర్ చేశాడు. అలాగే




వాటర్ బాటిల్స్‌తో కలిపి అతని బిల్లు రూ. 1,760 అయ్యిందని చెప్పాను కాల్ చేసిన వ్యక్తి యూపీఐ ద్వారా తన సొమ్మున చెల్లిస్తానని చెప్పాడు. తన స్నేహితులు వచ్చి ఆర్డర్ తీసుకుంటారని స్పష్టం చేశాడు. కొద్దిసేపటి తర్వాత అతను రూ. 1 బదిలీ చేసి నాకు అది వచ్చిందో లేదో ధృవీకరించమని అడిగాడు. నేను నా మెసేజ్ ను చెక్ చేసినప్పుడు, నా ఖాతాలో రూ. 1 జమ అయినట్లు నోటిఫికేషన్ వచ్చింది. అయితే ఈ లావాదేవీతోనే ఆ వ్యాపారికి అనుమానం వచ్చింది. లావాదేవీ సందేశంలో నా ఫోన్ నంబర్ కనిపించదని, కానీ అతను పంపిన స్క్రీన్ షాట్‌లో నెంబర్ కనిపించడంతో అలెర్ట్ అయ్యాడు. ఆ వ్యక్తి తర్వాత మళ్లీ ఫోన్ చేసి పొరపాటున రూ.11,760 ట్రాన్స్‌ఫర్ చేశానని, అది రూ.10వేలు అదనపు చెల్లింపు అని పేర్కొన్నాడు. నేను నా సందేశాలను తనిఖీ చేసినప్పుడు, నా ఖాతాలో రూ. 11,760 జమ అయినట్లు నోటిఫికేషనన్ కనిపించిందని వ్యాపారి చెప్పారు.

## ఎఫ్‌అండ్‌వోలో ఐదు స్టాక్స్‌పై నిషేధం..!

ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌లో ట్రేడింగ్ (ఎఫ్‌అండ్‌వో) చేయకుండా ఐదు స్టాక్స్‌పై జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) నేడు నిషేధం విధించింది. ఈ స్టాక్స్‌కు చెందిన మార్కెట్ వైడ్ పొజిషన్ లిమిట్ (ఎండబ్ల్యూపీఎల్) 95 శాతాన్ని దాటి పోవడంతో ఈ నిర్ణయం తీసుకొంది. నిషేధిత జాబితాలో ఆర్తి ఇండస్ట్రీస్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్, జీఎన్ఎఫ్‌సీ, గ్రాన్యూల్స్ ఇండియా, హిందుస్థాన్ కాపర్ సంస్థల షేర్లున్నాయి. ''వినియోగదారులు ఈ సెక్యూరిటీల డెరివేటివ్ కాంట్రాక్ట్‌ల పొజిషన్‌లను ఆఫ్‌సెట్ చేసుకోవడానికి మాత్రమే ట్రేడ్ చేయాలని,




ఓపెన్ పొజిషన్లలో ఏమైనా పెరుగుదల కనిపిస్తే జరిమానాలు విధించడంతోపాటు.. క్రమశిక్షణ చర్యలు తీసుకొంటాం" అని ఎన్ఎస్ఈ ఓ ప్రకటనలో పేర్కొంది. దీంతో ఎఫ్‌అండ్‌వో ట్రేడింగ్‌లో ఈ స్టాక్స్‌కు సంబంధించిన కొత్త పొజిషన్లు ఇవ్వరు. ప్రస్తుత పొజిషన్లను తగ్గించుకోవడానికి మాత్రమే అనుమతిస్తారు. మార్కెట్లో మార్పులకు అనుగుణంగా ఎన్ఎస్ఈ రోజువారీ బ్యాన్ లిస్ట్‌ను విడుదల చేస్తుంది.

# జాతీయం - అంతర్జాతీయం

## ఆప్‌లో చేరిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే అనిల్



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో బీజేపీ మాజీ ఎమ్మెల్యే అనిల్ ఝూ చేరారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఢిల్లీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే కైలాష్ గహ్లోట్ ఆప్‌కు రాజీనామా చేసిన తర్వాత ఈ సంఘటన జరిగింది. అనిల్ ఝూ ఆప్‌లో చేరడాన్ని కేజ్రీవాల్ స్వాగతించారు. ఢిల్లీలోని పూర్వాంచల్ వర్గానికి చెందిన అతిపెద్ద నాయకులలో ఆయన ఒకరని కొనియాడారు. ఉత్తరప్రదేశ్, బీహార్‌కు చెందిన ఆ వర్గం ప్రజలు విద్య, ఉపాధి కోసం ఢిల్లీకి వస్తారని తెలిపారు. అయితే గత కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఆ వర్గం ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. తాను సీఎం అయ్యాక వారి జీవన పరిస్థితులు, కాలనీలను మెరుగుపరచడానికి అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. కాగా, నార్త్ వెస్ట్ ఢిల్లీలోని కిరారీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండుసార్లు బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన అనిల్ ఝూ, ఆ పార్టీ విధానాల పట్ల విసుగు చెందినట్లు తెలిపారు. అందుకే బీజేపీని వీడి ఆప్‌లో చేరినట్లు చెప్పారు. ఢిల్లీలోని పూర్వాంచల్ సంఘం కోసం పనిచేసిన వ్యక్తి అరవింద్ కేజ్రీవాల్ అని ప్రశంసించారు. ఆయన ప్రభుత్వం హయాంలో ప్రతి ఇంటికి తాగునీరు చేరిందని ఝూ అన్నారు. ఢిల్లీ బీజేపీలోని కొందరు నేతలను చెడిన కుమారులుగా అభివర్ణించారు. ముసలి తండ్రి మాదిరిగా వ్యవహరిస్తున్న కేంద్ర బీజేపీ వారిని పట్టించుకోవడం లేదని విమర్శించారు.

## కోమా వార్తల నేపథ్యంలో బయటకు వచ్చిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ



ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఆరోగ్యం క్షీణించినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆయన ప్రస్తుతం కోమాలో ఉన్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ వార్తల నేపథ్యంలో ఖమేనీ తాజాగా బయటకొచ్చారు. ఇరాన్ రాయబారితో భేటీ అయిన ఫొటోను ఖమేనీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. లెబనాన్‌లో ఇరాన్ రాయబారి మోజ్తాబా అమనితో భేటీ అయినట్లు పర్షియన్‌లో భాషలో పోస్టు పెట్టారు. ఈ మేరకు ఫొటోను కూడా షేర్ చేశారు. కాగా, గతంలో ఇజ్రాయెల్ జరిపిన పేజర్ పేలుళ్లలో అమని గాయపడిన విషయం తెలిసిందే. ఆ గాయాలనుంచి ప్రస్తుతం ఆయన కోలుకున్నారు. ఈ క్రమంలోనే ఆయన తన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని ఖమేనీకి వివరించారు. కాగా, 85 ఏళ్ల ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఆరోగ్యం విషమించడంతో ఆయన రెండో కుమారుడు మొజ్తబా ఖమేనీ ఆ దేశ తదుపరి నేతగా ఎన్నికైనట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయతుల్లా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు, మరణానికి ముందే పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు మీడియా కథనాలను బట్టి తెలిసింది. మరోవైపు, మొజ్తబా తన తండ్రి జీవించి ఉండగానే ఇరాన్ సుప్రీం లీడర్ పదవిని చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయతొల్లా డిమాండ్ మేరకు సెప్టెంబరు 26న ఇరాన్ నిపుణుల సభ సమావేశమై.. తన వారసుడి ఎన్నికను అత్యంత రహస్యంగా ఉంచాలని సభ్యులకు అయతుల్లా నుంచి ఆదేశాలు వెళ్లాయని మీడియా కథనాలు నివేదించాయి. ఈ క్రమంలో ఆయన ఇప్పుడు బయటకు రావడంతో ఖమేనీ ఆరోగ్యంపై స్పష్టత వచ్చినట్లైంది.

## మహాయుతికి మరాఠ్వాడా పరీక్ష!



ముంబై : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో విజయం కోసం మహాయుతి, ఎంవీఏ కూటముల పోరాటం తుది అంకానికి చేరుకుంది. ముఖ్యంగా మరాఠ్వాడాలో మహాయుతి కూటమికి పరీక్ష ఎదురుకానుంది. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర లేకపోవడం, మరాఠా రిజర్వేషన్ల అంశం, ప్రాంతీయ పార్టీలను చీల్చడం వంటివి అధికార కూటమికి ప్రతికూలంగా మారాయి. అయితే లడ్కీ బహిన్ వంటి సంక్షేమ పథకాలు, అయోధ్య రామాలయం వంటివాటిపై సానుకూలత కనిపిస్తున్నది. రాష్ట్ర జనాభాలో 28 శాతం ఉన్న మరాఠాలకు విద్య, ఉద్యోగాల్లో కోటా కోసం పోరాడుతున్న మనోజ్ జరాంగే పాటిల్ ఈ ప్రాంతానికి చెందినవారే. మరాఠా యువతలో ఆయనకు చెప్పుకోదగ్గ స్థాయిలో ఫాలోయింగ్ కనిపిస్తున్నది. బైక్‌లపై 'యోధ' పాటిల్ ఫొటోలతో కూడిన స్టిక్కర్లతో దూసుకెళ్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేయాలో ఆయన స్పష్టంగా చెప్పలేదు. కానీ మరాఠాలకు రిజర్వేషన్లు ఇవ్వనివారిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. దీని ప్రభావం అధికార కూటమి బీజేపీ-శివసేన-ఎన్‌సీపీలపై ప్రతికూలంగా పడే అవకాశం ఉంది. ముఖ్యంగా మరాఠా యువతలో అధికార మహాయుతి కూటమిపై ఆగ్రహం స్పష్టంగా కనిపిస్తున్నది. అయితే, మరాఠా నేతలు అన్ని పార్టీల్లోనూ ఉన్నందువల్ల వీరి ఓట్లు చీలిపోయే అవకాశం ఉందని కొందరు చెప్తున్నారు. కరువు పీడిత ప్రాంతంలో పత్తి, సోయాబీన్ వంటి పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్రస్తుత మహాయుతి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వీరు ప్రశంసిస్తున్నారు. మహిళలకు నగదు బదిలీ పథకం ప్రయోజనకరంగా ఉందంటున్నారు. ప్రైవేట్ ఉద్యోగి సునీల్ గైక్వాడ్ మాట్లాడుతూ, అయోధ్యలో రామాలయం నిర్మాణం, జమ్ము కశ్మీరుకు ప్రత్యేక హోదాను కల్పించిన అధికరణ 370 రద్దు వంటివాటివల్ల తాను బీజేపీకి గట్టి మద్దతుదారుగా మారానని చెప్పారు. అయితే, ఓ రైతుగా తాను చాలా ఇబ్బందులు పడుతున్నానన్నారు. సోయాబీన్‌కు లభించిన ధర చాలా తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## రష్యాకు లక్ష ఉత్తర కొరియా బలగాలు!



సియోల్ : తన మిత్రదేశమైన రష్యాకు మరిన్ని బలగాలను పంపడానికి ఉత్తర కొరియా నిర్ణయించింది. ఉక్రెయిన్‌తో రష్యా జరుపుతున్న యుద్ధంలో సహాయంగా లక్ష బలగాలను ఆ దేశానికి పంపేందుకు ఆ దేశ అధినేత కిమ్ అంగీకారం తెలిపారని తెలిసింది. దశలవారీగా వీరిని పంపనున్నట్టు సమాచారం. ఇప్పటికే రష్యాకు 15 వేల మంది ఉత్తరకొరియా సైనికులకు కిమ్ పంపారు. దీనిపై పొరుగుదేశమైన దక్షిణ కొరియా, అమెరికా అభ్యంతరాలు చెప్తున్నా ఆయన లెక్కచేయడం లేదు. కిమ్ చర్యలతో ఉక్రెయిన్, మిత్రదేశాలు ఉలిక్కిపడుతున్నాయి. ఈ చర్య ఇండో పసిఫిక్ రీజియన్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తమవుతున్నది. దక్షిణ కొరియాలో సరిహద్దు గ్రామమైన డాంగ్సన్ ప్రజలు పొరుగుదేశం దాడులకు భీతావహులవుతున్నారు. ఇంతకీ వారు ఎదుర్కొంటున్నది తుపాకి దాడులో, బాంబు దాడులో కాదు. శబ్ద దాడులు. వినడానికి ఇది ఆశ్చర్యకరంగా ఉన్న పొరుగున ఉన్న ఉత్తర కొరియా నుంచి వస్తున్న అతి తీవ్ర శబ్దాలకు వీరి కర్ణభేరీలు పగిలపోతున్నాయి. బాబోయ్ ఈ శబ్దం భరించలేం అంటూ ఇంటి తలుపులు తీసి బయటకు రావడానికే భయపడిపోతున్నారు. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం ఇటీవల అమెరికా, దక్షిణ కొరియా సైనిక విన్యాసాలపై ఆగ్రహంతో ఉన్న ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ 'సౌండ్ బాంబింగ్'తో వినూత్న తరహాలో దాడి చేయాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా బాంబులు, మెటాలిక్ గ్రైండింగ్, ఫిరంగుల శబ్దాలను రికార్డు చేసి వాటిని భారీ లౌడ్‌స్పీకర్ల ద్వారా సరిహద్దు గ్రామమైన డాంగ్సన్ ప్రజలకు వినిపిస్తున్నారు. ఇటీవల చెత్త బెలూన్ల దాడితో హడలెత్తించిన కిమ్ ఈ విధంగా మరో దుష్ట సంప్రదాయానికి తెరతీశారు. ఈ భారీ శబ్దాలతో తాము ఈ ఏడాది జూలై నుంచి తీవ్ర నిద్రలేమితో పాటు తలనొప్పి, ఒత్తిడితో బాధపడుతున్నామని, తమ గ్రామంలోని జంతువులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వారు వాపోయారు. బాంబులు వేయకుండానే వారు విధ్వంసం సృష్టిస్తున్నారని ఒక గ్రామస్తుడు వాపోయాడు. తమ గ్రామంలో అతి తక్కువ మంది జనాభా ఉన్నారని, అందులో వృద్ధులు ఎక్కువగా ఉన్నారని, అందుకే తమ బాధను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించాడు.

## దీర్ఘశ్రేణి హైపర్‌సానిక్ క్షిపణి పరీక్ష సక్సెస్



న్యూఢిల్లీ : దీర్ఘ శ్రేణి హైపర్‌సానిక్ క్షిపణి పరీక్షను భారత్ తొలిసారి ఆదివారం విజయవంతంగా పరీక్షించింది. తద్వారా ఈ సాంకేతికత కలిగిన అతికొద్ది దేశాల సరసన నిలిచింది. గగనతల రక్షణ వ్యవస్థలను దాటుకొని అత్యంత వేగంతో లక్ష్యాలను ఛేదించగలగడం ఈ క్షిపణి ప్రత్యేకత. ఒడిశా తీరప్రాంతంలో చేపట్టిన లాంగ్‌రేంజ్ 'హైపర్‌సానిక్' క్షిపణి టెస్ట్ ఫ్లైట్ సక్సెస్ అయ్యిందని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆదివారం ప్రకటించారు. మిస్సైల్‌ను అభివృద్ధి చేసిన డీఆర్‌డీవో సైంటిస్టులను అభినందించారు. ఈ విజయం అత్యంత క్లిష్టమైన, అధునాతన మిలటరీ టెక్నాలజీ కలిగిన దేశాల సరసన భారత్‌ను నిలిపిందని అన్నారు. అణ్వాయుధాల్ని, శక్తివంతమైన బాంబుల్ని ఈ మిస్సైల్స్‌తో ప్రయోగిస్తారు. ఈ క్షిపణిని హైదరాబాద్‌లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ కాంప్లెక్స్‌లో రూపొందించారు. హైపర్‌సానిక్ క్షిపణులు ధ్వని వేగం (మ్యాక్ 5-గంటకు 1,220 కిలోమీటర్ల) కంటే ఐదు రెట్ల వేగంతో ప్రయాణించగలవు. అంటే గంటకు 6,250 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లగలవు. కొన్ని అడ్వాన్స్‌డ్ క్షిపణులు గంటకు 24,140 కిలోమీటర్ల వేగంతోనూ ప్రయాణించగలవు. అంత మెరుపువేగంలో కూడా ఇవి శత్రు రాడార్‌లు, గగనతల రక్షణ వ్యవస్థలకు దొరక్కుండా దిశను మార్చుకోగలవు.

## రావణకాష్టంలా మణిపూర్

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్ రావణకాష్టంలా రగులుతున్నది. జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నరగా అట్టుడుకుతున్నది. అయినప్పటికీ ప్రధాని నరేంద్రమోదీ నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హింసాత్మక ఘటనలతో రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉంటే.. ప్రధాని మాత్రం విదేశీ పర్యటనల్లో ఉన్నారని విపక్షాలు మండిపడుతున్నాయి. ఇప్పటివరకూ రాష్ట్రంలో కనీసం ఒక్కసారి కూడా ప్రధాని పర్యటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మణిపూర్‌పై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఇది తేటతెల్లం చేస్తున్నదని ఆరోపిస్తున్నాయి. మిలిటెంట్లు బందీలుగా పట్టుకుపోయిన ఆరుగురు మైతీలు మృతదేహాలుగా నదిలో తేలడంతో మణిపూర్‌లో మళ్లీ తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఆగ్రహంతో ఉన్న బాధితులు శనివారం మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లు, ఆస్తులపై దాడి చేశాయి. ఒక మూక తీవ్ర ఆగ్రహంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్, మంత్రులు సపం రంజన్, ఎల్ సుసీంద్రో సింగ్, వై కఖేంచంద్‌లతో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు సపమ్ కుంజాకెసోర్, జోయ్‌కిషన్ సింగ్, మరికొందరి ప్రజాప్రతినిధుల ఇళ్లపై దాడులు చేశారు. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా ఇంఫాల్‌లో నిరవధిక కర్ఫ్యూను విధించింది. ఏడు జిల్లాల్లో మొబైల్ సర్వీస్‌లు, ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు తెలిసింది. టీ రబీంద్రో, టీహెచ్ రాధేశ్యామ్, పావోనమ్ బ్రాజెన్‌లు రాజీనామా చేస్తారని ప్రచారం జరుగుతున్నది. అలాగే తనతో పాటు మిగిలిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేస్తారని ఆ పార్టీ ఎమ్మెల్యే కీషామ్ మేఘచంద్ర ఆదివారం తెలిపారు.




## నిధులివ్వకపోతే మార్పుల్ని కట్టడి చేయలేం

బాకు: అభివృద్ధి చెందుతున్న దేశాలు వాతావరణ విపరిణామాలను ఎదుర్కొనేందుకు సన్నద్ధమవ్వాలంటే దానికి తగ్గ నిధుల్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెందిన దేశాలు సమకూర్చకుండా అసాధ్యమని భారత్ పేర్కొంది. ఈ మేరకు బాకు వేదికగా కాప్29 సదస్సులో మరోసారి గట్టిగా గళం వినిపించింది. అంశాన్ని తీవ్రంగా తీసుకుని చర్చించకపోవడాన్ని నిలదీసింది. కార్యాచరణకు సంబంధించిన ఒక ప్లీనరీ సందర్భంగా శనివారం భారత్ తరఫు చర్చల ప్రతినిధి నీలేశ్ శా ఒక ప్రకటన చేశారు. "గ్రీన్‌హౌస్ ఉద్గారాలను అగ్రదేశాలే ఎక్కువగా వెలువరిస్తున్నాయి. ఎక్కువ వనరులున్న ఆ దేశాలు.. వాటిపై చర్యల విషయంలో స్పందించే దక్షత కలిగిఉన్నాయి. కానీ ఆ బాధ్యత నెరవేర్చడాన్ని అవి వాయిదా వేస్తున్నాయి. లక్ష్యాలను మార్చుకుంటూనే ఉన్నాయి. వారం రోజులుగా జరుగుతున్న చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. మా ప్రేమయం లేని కారణాలతో వాతావరణ మార్పుల పెను ప్రమాదాన్ని మేం ఎదుర్కోవాల్సి వస్తోంది. వీటిని ఎదుర్కొనేందుకు కావాల్సిన సామర్థ్యం వర్ధమాన దేశాలకు లేదు. ప్రత్యేక అవసరాలు, పరిస్థితులకు తగ్గట్టు వాతావరణ లక్ష్యాలు నిర్ణయించుకునే హక్కు మాకు ఉండాలి. మాకు సహాయం అందించాలే గానీ శిక్షించకూడదు. రెండు విధాలా మాలాంటి దేశాలే నలిగిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో అగ్రరాజ్యాలు తక్షణం, గట్టి చర్యలతో ముందుకు రావాలి" అని కోరారు.

## మణిపూర్‌లో బీరెన్ సింగ్ ప్రభుత్వానికి షాక్..



ఇంఫాల్: మణిపూర్‌లో బీజేపీకి మిత్రపక్షమైన నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) షాక్ ఇచ్చింది. సీఎం బీరెన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించింది. రాష్ట్రంలో జాతి హింసను నియంత్రించడంలో, సాధారణ పరిస్థితిని పునరుద్ధరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించింది. కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని ఎన్‌పీపీ ఆదివారం ఈ మేరకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు లేఖ పంపింది. 'బీరెన్ సింగ్ నేతృత్వంలోని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభాన్ని పరిష్కరించడంలో, సాధారణ స్థితిని పునరుద్ధరించడంలో పూర్తిగా విఫలమైందని మేం గట్టిగా భావిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో బీరెన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి తక్షణమే అమలులోకి వచ్చేలా మద్దతును ఉపసంహరించుకోవాలని నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) నిర్ణయించింది' అని అందులో పేర్కొంది. కాగా, మణిపూర్‌లో ఏడాదిపైగా మైతీ, కుకీ జాతుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో మరణించగా వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. తాజాగా మైతీ వర్గానికి చెందిన మహిళలు, పిల్లలతో సహా ఆరుగురిని కిడ్నాప్ చేసిన కుకీ మిలిటెంట్లు దారుణంగా హత్య చేశారు. ఈ నేపథ్యంలో మైతీ వర్గం ప్రజలు భారీ నిరసన చేపట్టారు. సీఎం బీరెన్ సింగ్ నివాసంతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై ఆందోళనకారులు దాడులు చేశారు. మరోవైపు మణిపూర్‌లో తాజా హింస నేపథ్యంలో సంక్షోభం తీవ్రమవుతున్నది. దీంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారు. ఆదివారం ఢిల్లీలో సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. మణిపూర్‌లో శాంతి భద్రతలను సమీక్షించారు. సోమవారం కూడా హోం మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులతో అమిత్ షా మరోసారి సమావేశమవుతారు.

## అమరావతి మాజీ ఎంపీ

### నవనీత్ రాణాపై దాడికి యత్నం..!

అమరావతి మాజీ ఎంపీ, నటి నవనీత్ రాణాపై పలువురు దాడికి యత్నించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అమరావతి జిల్లా దరియాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో అల్లరి మూకలు దాడికి యత్నించడంతో పాటు కుర్చీలను విరగొట్టారు. ఈ ఘటనపై ఖల్లార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. ప్రచార కార్యక్రమం ఈ నెల 18తో ముగియనున్నది. దాంతో ఆమె దరియాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఖల్లార్‌పూర్ గ్రామంలో యువ స్వాభిమాన్ అభ్యర్థి రమేశ్ బండిలే మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నవనీత్ రాణా ప్రసంగిస్తున్న సమయంలో ఆమెకు వ్యతిరేకంగా పలువురు నినదించారు. అయితే, ప్రచారసభలో ప్రసంగించిన అనంతరం వేదికపై నుంచి కిందకు రాగానే తనపై కుర్చీలు విసిరేందుకు కొందరు యత్నించారని నవనీత్ రాణా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసంగానికి అడ్డు తగులుతూ గందరగోళం సృష్టించారని ఆరోపించారు.

అయితే, వారంతా ఓ వర్గానికి చెందిన వారని.. తనను దూషిస్తూ దాడికి యత్నించారని.. ఉమ్మివేశారన్నారు. తనను గన్స్‌మెన్స్ కాపాడి తీసుకువచ్చారన్నారు. ఈ క్రమంలో గన్‌మెన్‌లలో ఒకరికి గాయాలైనట్లు సమాచారం. కుర్చీ విసిరడంతో గాయమైనట్లు తెలుస్తున్నది.

## హెజ్‌బొల్లాకు మరో ఎదురుదెబ్బ.. కీలక ప్రతినిధి హతం!

హెజ్‌బొల్లాకు మరో ఎదురుదెబ్బ! లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో హెజ్‌బొల్లా ప్రధాన ప్రతినిధి మహమ్మద్ అఫీఫ్ మృతి చెందినట్లు సంబంధిత వర్గాలు ఓ వార్తాసంస్థకు వెల్లడించాయి. ఇటీవలి కాలంలో సెంట్రల్ బీరుట్‌పై టెల్‌అవీవ్ సేనలు దాడి చేయడం ఇదే మొదటిసారి. మరోవైపు.. గాజాలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 12 మంది మరణించినట్లు పాలస్తీనా వైద్యాధికారులు తెలిపారు. మహమ్మద్ అఫీఫ్ అనేక సంవత్సరాలుగా హెజ్‌బొల్లా మీడియా వ్యవహారాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవలి కాలంలో హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ తన దాడులను ఉద్ధృతం చేయడం, సంస్థ అధిపతి హసన్ నస్రల్లాను హతమార్చడం వంటి పరిణామాల అనంతరం బాహ్యప్రపంచంలో ఎక్కువగా కనిపించారు. ఇదిలా ఉండగా.. మిలిటెంట్లకు బలమైన స్థావరంగా ఉన్న బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలపైనా ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి. లెబనాన్ అధికారులు అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రతిపాదనను పరిశీలిస్తున్న వేళ ఈ దాడులు చోటుచేసుకున్నాయి. అంతకుముందు ఉత్తర ఇజ్రాయెల్ సిజేరియా పట్టణంలోని ప్రధాని నెతన్యాహు ఇంటిపై దాడి జరిగిన విషయం తెలిసిందే. రెండు ఫ్లాష్ బాంబులతో దాడి చేయగా.. అవి ఇంటి గార్డెన్‌లో పేలినట్లు అధికారులు తెలిపారు. ఆ సమయంలో నెతన్యాహు, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు అనుమానితులను అరెస్టు చేశామని, షిన్ బెట్‌తో కలిసి నిందితులను విచారిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

# చక్కని ఆరోగ్యం

## మూడు పూటలు అన్నమే తింటున్నారా?



ప్రతిరోజూ అన్నం తినడం కామన్. చాలా మంది తినరు. కానీ ప్రతిసారి తినడం కూడా మంచిది కాదట. కొన్ని సందర్భాల్లో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. కొంతమంది రోజుకు మూడు పూటలా అన్నం మాత్రమే తింటారు. టిఫిన్, చపాతీ వంటివి తీసుకోరు. నిజానికి అన్నం ఎక్కువగా తినడం కూడా హానీకరమేనట. 60 సంవత్సరాలు పైబడిన వారు అన్నం తినవద్దు. లైట్ తీసుకుంటే రకరకాల అనారోగ్య సమస్యలు వస్తాయట. ఇటీవలి అధ్యయనాల ప్రకారం, ఎక్కువగా అన్నం తినడం వల్ల కొంతమందిలో దీర్ఘకాలిక సమస్యలు వస్తున్నట్టు తేలిందట. మరి ఆ వ్యాధులు ఏంటో తెలుసుకుందామా?

ఊబకాయం: ఎక్కువ అన్నం తినడం కూడా మంచిది కాదు అంటున్నారు నిపుణులు. ఇలా తినడం వల్ల కూడా సమస్యలు ఎదుర్కోవాలి. అన్నం ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరంలో కార్బోహైడ్రేట్స్ విపరీతంగా పెరుగుతాయి.

అలాగే శరీర బరువు పెరిగుతుంది. అంతేకాదు కొవ్వు శాతం రెట్టింపు అవుతుంది. ఇది ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు దారితీసే అవకాశం ఎక్కువ ఉంటుంది. మధుమేహం: అన్నంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువ ఉంటాయి. అందుకే వీటిని ఎక్కువ సార్లు తీసుకోవద్దు. లేదంటే శరీరంలో బ్లడ్ షుగర్ లెవల్స్ పెరిగుతాయి. దీంతో డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. అలాగే ఇప్పటికే మధుమేహంతో బాధపడే వారికి రక్తంలో చక్కెర స్థాయి పెరిగుతుంది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీర్ణ సమస్యలు: అన్నం ఎక్కువగా తింటున్నారా? మూడు పూటలు కూడా తింటున్నారా? అయితే మీకు జీర్ణ సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ఈ విషయం రీసెంట్ అధ్యయనాలు చెబుతున్నాయి. అజీర్ణం, గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందట. ఇప్పటికే అనేక రకాల పొట్ట సమస్యలతో బాధపడేవారు అన్నం తినకుండా ఉండటమే మంచిది.

## నిలబడి నీళ్లు తాగుతున్నారా?



నీరు అనేది ఈ ప్రపంచంలో ఉన్న ప్రతీ జీవికి ముఖ్యమే. నీరు లేకపోతే మనిషి అసలు జీవించలేడు. డైలీ నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది. నీరు తాగడం వల్ల బాడీ హైడ్రేట్ కాకుండా ఉంటుంది. అయితే చాలా మంది దాహం వేసినప్పుడు నీరు తాగుతుంటారు. మరికొందరు ఆరోగ్యానికి మంచిదని తాగుతుంటారు. అయితే సాధారణంగా నీరు ఎక్కువ మంది నిలబడి తాగుతారు. భోజనం చేసే సమయంలో మాత్రమే కూర్చోని తాగుతారు. కానీ రోజులో ఎక్కువ శాతం నిలబడి మాత్రమే తాగుతుంటారు. అయితే నిలబడి నీళ్లు తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీళ్లు నిలబడి తాగడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుందని నిపుణులు అంటున్నారు. అసలు నిలబడి తాగడం వల్ల వచ్చే సమస్యలు ఏంటి? దీని నుంచి విముక్తి చెందడం ఎలాగో మరి ఈ స్టోరీలో తెలుసుకుందాం.నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే నీరు కూర్చోని మాత్రమే తాగాలిని నిపుణులు సూచిస్తున్నారు. చాలా మంది నిలబడి నీరు తాగుతుంటారు. ఇలా తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతింటుందని నిపుణులు అంటున్నారు. నిలబడి నీళ్లు తాగడం వల్ల ఎసిడిటీ, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే కిడ్నీ సమస్యలు కూడా వస్తాయని నిపుణులు అంటున్నారు. కాబట్టి నీళ్లు ఎప్పుడూ కూడా నిల్చోని తాగవద్దు. కూర్చోని మాత్రమే నీళ్లు తాగడం అలవాటు చేసుకోండి. ఇలా తాగడం వల్లే ఆరోగ్యానికి ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. నిలబడి నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఆమ్లాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ఆరోగ్యానికి అంత మంచివి కావు. వీటి వల్ల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడతారు. కాబట్టి ఎప్పుడూ కూడా నిలబడి కాకుండా కూర్చోని మాత్రమే నీళ్లు తాగడం అలవాటు చేసుకోండి. బాడీ హైడ్రేట్‌గా, ఆరోగ్యంగా ఉండాలంటే వాటర్ ఎక్కువగా తాగాలి. నీరు తాగడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. నీరు తాగడం వల్ల చర్మం కూడా కాంతివంతంగా ఉంటుంది.

## టీ చేసేటప్పుడు ఈ మిస్టేక్స్ చేస్తున్నారా!



టీ టేస్ట్‌గా రావాలని కొందరు ఎక్కువ సమయం మరిగిస్తారు. ఇలా టీని ఎక్కువ సమయం మరిగిస్తే అనారోగ్య సమస్యల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి టీ చేసేటప్పుడు ఎప్పుడూ కూడా ఈ మిస్టేక్ చేయవద్దు. తలనొప్పి, టెన్షన్‌గా ఉన్న సమయాల్లో టీ బాగా ఉపయోగపడుతుంది. అయితే టీ ఎక్కువగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు.

రోజులో ఒకటి నుంచి రెండు సార్లు టీ తాగవచ్చు. కానీ మరీ ఎక్కువ సార్లు తాగడం వల్ల అనారోగ్య సమస్యల బారిన పడతారు.

ఉదయం లేచిన వెంటనే టీ తాగకపోతే కొందరికి అసలు రోజూ కూడా గడవదు. సాధారణంగా ఎవరికైనా సూర్యోదయంతో డే స్టార్ట్ అయితే.. కొందరికి మాత్రం టీతోనే స్టార్ట్ అవుతుంది. టీ ప్రేమికులు రోజులో ఎన్నిసార్లు టీ తాగుతారో అసలు లెక్క ఉండదు. సమయం సందర్భం లేకుండా టీ, కాఫీలు తాగుతుంటారు. అయితే ఈ టీలు ఎక్కువగా తాగడం వల్ల అనారోగ్య సమస్యల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. టీ, కాఫీల్లో ఉండే కెఫిన్ ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఎక్కువగా టీ, కాఫీ తాగడం వల్ల నిద్రలేమి వంటి సమస్యలు వస్తాయి. అయితే టీ చేసే సమయంలో కొందరు తెలియక కొన్ని తప్పులు చేస్తుంటారు. దీనివల్ల లేని పోని అనారోగ్య సమస్యలను కోరి తెచ్చుకుంటారు. టీ అనేది లిమిట్‌గా తాగితేనే ఆరోగ్యానికి మంచిది. కానీ అధికంగా తాగడం వల్ల తప్పకుండా సమస్యలను ఎదుర్కొంటారు. అయితే టీ చేసేటప్పుడు కొన్ని తప్పులు చేయకూడదు. ఇలాంటివి చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. మరి టీ చేసేటప్పుడు చేయకూడని ఆ తప్పులేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. సాధారణంగా టీ అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. ఎక్కువగా ఈ టీని తాగుతుంటారు. అయితే టీని పాలు, చక్కెర, టీ పొడి, అల్లం, నీరు వంటివి వేసి చేస్తుంటారు. అయితే ఇలా అన్ని ఒకసారి కలిపి పెట్టకూడదని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఇలా ఒకసారి కలిపి మరిగించడం వల్ల టీ టేస్ట్‌గా ఉండటంతో పాటు ఆరోగ్యానికి కూడా అంత మంచిది కాదట. ముందుగా పాలు, నీరు మరిగించిన తర్వాత అల్లం వేసి మరిగించాలట. అల్లాన్ని ఎక్కువగా సమయం మరిగించకూడదట.

## వాయు కాలుష్యం ఎంత ప్రమాదమో?



ప్రస్తుతం ఉండే జీవనశైలి పూర్తిగా మారిపోయింది. మనుషులు జీవనశైలిలో మార్పులు రావడంతో పాటు వాతావరణంలో కూడా మార్పులు వచ్చాయి. ఈ వాతావరణంలోని మార్పుల వల్ల చాలా మంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మనుషులు చేసే పనుల వల్ల వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. ఎక్కువగా ప్లాస్టిక్ వాడటం, వ్యర్థాలు, హానికర రసాయనాల వల్ల వాతావరణం మొత్తం కాలుష్యం అవుతుంది. ముఖ్యంగా వాహనాల వల్ల కాలుష్యం ఎక్కువ అవుతుంది. ఇప్పటికే ఢిల్లీలో వాయు కాలుష్య నాణ్యత తగ్గిపోతుంది. స్కూళ్లకు సెలవులు ఇవ్వడం, మాస్క్ పెట్టుకోవడం వంటి రూల్స్ తెచ్చారు. పగటి సమయంలో అసలు దారి కూడా కనిపించడం లేదు. వాతావరణంలో వాయు కాలుష్యం పెరిగిపోవడంతో చాలా మంది చిన్న వయస్సు నుంచే అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రమాదకరమైన వ్యాధులు బారిన పడి దీర్ఘకాలికంగా సమస్యల బారిన పడుతున్నారు. అయితే వాయు కాలుష్యం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయి? తగ్గించుకోవడానికి ఎలాంటి చిట్కాలు పాటించాలో చూద్దాం. వాయు కాలుష్యం వల్ల ఎక్కువగా ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయి. కాలుష్యాన్ని ఎక్కువగా పీల్చుకోవడం వల్ల ఊపిరితితత్తులు తొందరగా దెబ్బతింటాయి. అలాగే గుండె ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ఈ వాయు కాలుష్యం వల్ల చిన్న వయస్సు నుంచే గుండె పోటు ప్రమాదాల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాహనాల నుంచి వచ్చే గాలి శరీరంలోని ఊపిరితిత్తులకి ప్రవేశిస్తుంది. ఆ తర్వాత రక్తప్రవాహంలోకి ప్రవేశించి, గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ వాయు కాలుష్యం వల్ల కొరోనరీ హార్ట్ డిసీజ్ బారిన పడిన వారి సంఖ్య పెరుగుతోంది. రక్తనాళాల్లో నానోపార్టికల్స్ పేరుకుపోయి మరింత తీవ్రమవుతాయని పరిశోధకులు చెబుతున్నారు.

ఈ వాయు కాలుష్యం కారణంగా భారతదేశంలో ప్రతి ఏటా 6 లక్షల మందికి పైగా మరణిస్తున్నారు. కలుషితమైన గాలిని పీల్చడం వల్ల రక్తపోటు కూడా అధికం అవుతుందట. అలాగే శ్వాసకోశ సంబంధిత సమస్యల బారిన కూడా పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాయు కాలుష్యం ఉంటే ఎక్కువగా బయటకు వెళ్లవద్దు. అవసరమైన సమయాల్లోనే వెళ్లడం మంచిది. అలాగే ఇంట్లో చెట్లు నాటడం, బయట కూడా నాటడం వంటివి చేయాలి. వ్యాయామం చేయడం వంటివి కూడా చేయాలి. బయటకు ఎక్కడికి వెళ్లిన కూడా తప్పకుండా మాస్క్ ధరించాలి.

## బీపీ ఉన్నవారు పింక్ సాల్ట్ తినవచ్చా?



వండిన వంటలు టేస్టీగా ఉండాలంటే తప్పకుండా ఉప్పు ఉండాలి. ఉప్పు లేకపోతే అసలు ఏ వంటలు కూడా తినాలని ఉండదు. వంటల్లో ఈ ఉప్పు ఎక్కువైనా ప్రమాదమే? తక్కువైనా కూడా ప్రమాదమే. కూరల్లో ఉప్పు అనేది సరిగ్గా లేకపోతే అసలు వంటలకు టేస్ట్ కూడా ఉండదు. అయితే ఉప్పు కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ బీపీ ఎక్కువగా ఉన్నవారు ఉప్పును తక్కువగా తీసుకోవాలి. పూర్తిగా కూడా ఉప్పు తీసుకోకపోతే లో బీపీ కూడా వస్తుంది. అయితే పూర్వకాలంలో దంపుడు ఉప్పును వాడేవారు. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఈ రోజుల్లో చాలా మంది సాల్ట్‌ను వాడుతున్నారు. మార్కెట్లో దొరికే సాల్ట్‌లో ఎన్నో హానికర రసాయనాలను కలిపి తయారు చేస్తున్నారు. వీటివల్ల కూరలు టేస్టీగా లేకపోవడంతో పాటు అనారోగ్య సమస్యలను కూడా తెచ్చిపెడుతోంది. అయితే ఈ రోజుల్లో కొందరు ఆరోగ్యంగా ఉండాలని పింక్ సాల్ట్‌ను వాడుతున్నారు. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుందని అందరూ భావిస్తారు. అయితే బీపీ ఉన్నవారు ఉప్పు తక్కువగా తినాలని నిపుణులు సూచిస్తుంటారు. మరి బీపీ ఉన్నవారు పింక్ శాల్ట్ తినవచ్చా? తింటే ఏమవుతుందో ఈ స్టోరీలో తెలుసుకుందాం. బీపీ ఉన్నవారికి పింక్ సాల్ట్ బాగా ఉపయోగపడుతుందని, దీన్ని తినవచ్చని అందరూ అనుకుంటారు. కానీ ఇందులో కాస్త వైట్ సాల్ట్, రిఫైన్డ్ సాల్ట్, అయోడిన్ మిక్స్ చేస్తారు. ఇందులోని అయోడిన్ బీపీని పెంచుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బీపీ ఉన్నవారు రోజుకి 5 గ్రాముల కంటే ఎక్కువ సాల్ట్ తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందులో సగం తినడం వారి ఆరోగ్యానికి మంచిది. సోడియం ఎక్కువగా బాడీకి తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అయితే ఈ పింక్ సాల్ట్‌లో ఆర్సెనిక్, మెర్క్యూరీ, లీడ్ వంటివి కూడా ఉన్నాయి. ఇవి అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి వీటిని అధిక మోతాదులో అసలు తీసుకోకూడదట. అధికంగా ఉప్పు తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. దీంతో గుండె పోటు ప్రమాదాలు, దీర్ఘకాలిక మూత్రపిండాల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా ఉప్పు తీసుకుంటే శరీరంలో కాల్షియం తగ్గిపోతుంది. దీంతో బోలు ఎముకల వ్యాధి, ఆర్థరైటిస్ వంటివి కూడా వచ్చే ప్రమాదం ఉంది.

## ఈ ఆకులను చెత్తలో పడేస్తున్నారా..



ఆకుకూరలు, దుంపలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని డైలీ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే మార్కెట్లో ఎన్నో రకాల ఆకుపచ్చ కూరగాయలు కనిపిస్తాయి.చాలా మంది ఎక్కువగా ముల్లంగిని కొంటుంటారు. ఈ దుంపలను తినడం వల్ల ఆరోగ్యానికి ప్రయోజనాలు చేకూరుతాయని భావిస్తారు. అయితే కొందరు ఈ దుంపలకు ఆకులు కూడా ఉంటాయి. వీటిని కొందరు పడేసి, కేవలం ముల్లంగిని మాత్రమే తింటారు. ఇందులోని ఉండే పోషకాల గురించి తెలియక చాలా మంది చెత్తలో పడేస్తారు. కానీ ఈ ఆకుల వల్ల కొన్ని అనారోగ్య సమస్యల నుంచి విముక్తి పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. మిగతా ఆకుకూరలు ఎలా ఆరోగ్యానికి మేలు చేస్తాయో.. ఇవి కూడా అలాగే ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా చేస్తుంది. ఈ ముల్లంగిలోనే కాకుండా ఆకుల్లో కూడా ఎన్నో ప్రొటీన్లు ఉన్నాయి. ఇవి శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాగా ఉపయోగపడతాయి. మరి ఈ ముల్లంగి ఆకులను ఎలా వండుకుని తింటే ఆరోగ్యానికి మంచిది? అనే పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. ముల్లంగిలోనే కాకుండా వాటి ఆకుల్లో కూడా పీచు, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సి, బి9, సోడియం, మెగ్నీషియం, క్లోరిన్, కార్బోహైడ్రేట్లు వంటివి పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకులను పడేయకుండా వాడటం వల్ల పైల్స్, హై బ్లడ్ షుగర్, గుండె జబ్బులు, మధుమేహంతో పాటు అనేక దీర్ఘకాలిక వ్యాధుల నుంచి కూడా విముక్తి పొందవచ్చు. ముల్లంగి కంటే వాటి ఆకుల్లోనే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా కాపాడుతుంది.

పైల్స్ సమస్య ఉన్నవారు ఆ ఆకులను తినడం వల్ల సమస్య క్లియర్ అవుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, మంట, గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. ముల్లంగి ఆకుల్లో కేలరీలు తక్కువగా పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే ఇందులో విటమిన్ సి, బీటా కెరోటిన్ వంటివి కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా కాపాడుతుంది.

## తేనె, వెల్లుల్లి కలిపి తినవచ్చా?



తేనె, వెల్లుల్లి రెండు కూడా ఆరోగ్యానికి మంచివే. రోజూ వీటిని తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఎక్కువగా వాకింగ్, రన్నింగ్‌కి వెళ్లేవారు వాటర్‌తో కలిపి తేనేను తీసుకుంటారు.వెల్లిని వంటల్లో ఎక్కువగా వాడుతుంటారు. ఈ వెల్లుల్లి లేకపోతే కొన్ని వంటల్లో టేస్ట్ కూడా రావు. ఈ రెండింటిలో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో యాంటీ బాక్టీరియల్, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. ఇవి గాయాలను తగ్గించడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. అయితే వీటిని వేర్వేరుగా తినడం వల్ల శరీరానికి చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ రెండింటిని కలిపి తింటే శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయా? లేకపోతే అనారోగ్య సమస్యల బారిన పడతారా? అనే విషయాలు చాలా మందికి సందేహం ఉంది. ఇంతకీ తేనె, వెల్లుల్లి కలిపి తినవచ్చా? తింటే ఏమవుతుంది? దీనివల్ల శరీరానికి కలిగే ప్రయోజనాలు ఏంటో పూర్తి వివరాల్లో తెలుసుకుందాం. రాత్రిపూట తేనెలో నానబెట్టిన వెల్లుల్లిని ఉదయం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీన్ని డైలీ తినడం వల్ల తక్షణమే శరీరానికి శక్తి లభిస్తుంది. శరీరానికి ఇది యాంటీబయాటిక్‌లా పనిచేస్తుంది. అన్ని రకాల అనారోగ్య సమస్యల నుంచి విముక్తి కలిగించడంలో బాగా ఉపయోగపడుతుంది. అలాగే ఏవైనా ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నట్లయితే డైలీ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి విముక్తి చెందడానికి తేనె, వెల్లుల్లి బాగా ఉపయోగపడుతాయి. దీర్ఘకాలికంగా దగ్గుతో ఇబ్బంది పడుతున్నట్లయితే వీటిని తింటే తొందరగా ఉపశమనం పొందుతారు. ఈ రెండింటిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు గొంతు నొప్పి, మంటను తగ్గించడంలో బాగా సహాయపడతాయి.

# సినిమా

## పెళ్లి పీటలు ఎక్కబోతున్న కీర్తి సురేశ్?



దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు అటు తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో చక్కర్లు కొడుతున్నాయి. గీతాంజలి సినిమాతో మలయాళంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. ఈ చిత్రం అనంతరం ప్రభు కొడుకు విక్రమ్ ప్రభు నటించిన ఇది ఎన్న మాయం అనే సినిమాతో తమిళ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అదే ఇయర్‌లో నేను శైలజా అంటూ తెలుగులో వచ్చి సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత రజిని మురుగన్, భైరవ, మహానటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకుంది ఈ భామ. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుణ్ ధావన్‌తో బేబి జాన్ అనే సినిమాలో నటిస్తుంది. ఇదిలావుంటే కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్‌లో కీర్తి సురేశ్ పెళ్లి చేసుకోబోతుందని.. అదికూడా ప్రేమ పెళ్లి కాకుండా పెద్దలు కుదిర్చిన పెళ్లి అని తెలుస్తుంది. పెళ్లి కొడుకు కూడా సురేష్ ఫ్యామిలీకి చాలా దగ్గరి బంధువని.. అందుకే కీర్తి ఒకే చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ రెండోవారంలో గోవాలో కీర్తి సురేశ్ పెళ్లి జరగబోతున్నట్లు టాక్. కాగా దీనిపై కీర్తి సురేష్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది.



## 'దర్శి' జాతకానికి ముహర్తం ఫిక్స్

'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' వంటి విజయవంతమైన సినిమాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న చిత్రం 'సారంగపాణి జాతకం' ఈ సినిమాలో యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ ప్రియదర్శి మెయిన్ లీడ్‌లో నటించగా రూప కొడువాయూర్ ఫీమేల్ లీడ్‌గా నటించింది. ఈ సినిమా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20న రిలీజ్ కానుండగా మూవీ టీమ్ సూపర్ అప్డేట్‌ని షేర్ చేసింది. ఏంటంటే.. మంచి స్క్రిప్ట్‌లతో, సెన్సిబుల్ నటనతో ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన పేరు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి పులికొండ. ప్రస్తుతం ఆయన క్లాస్ డైరెక్టర్ మోహనకృష్ణ ఇంద్రగంటితో జతకట్టి నటించిన సినిమా 'సారంగపాణి జాతకం' రిలీజ్‌కి సిద్ధంగా ఉంది. ఈ సినిమా కోసం ఆడియెన్స్ ఎంతో ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీ టీమ్ టీజర్ తో సర్ప్రైజ్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ సినిమా టీజర్ ముహుర్తాన్ని నవంబర్ 21 ఉదయం 11 గంటల 12 నిమిషాలకు లాక్ చేసేశారు. ఈ సినిమాకి టాలెంటెడ్ అండ్ న్యూ మెలోడీ బ్రహ్మ 'వివేక్ సాగర్ మ్యూజిక్' హైలెట్ గా నిలవనుంది. టెక్నీషియన్స్ నుండి యాక్టర్స్ వరకు అందరిపై సినీ ప్రేమికులలో మంచి క్రేజ్ ఉండటంతో ఇదొక ఫీల్ గుడ్ ఫ్యామిలీ సినిమాగా మారనుందని విశ్లేషణ. ఈ సినిమా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ "మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రమిది. నాకు ఎప్పటి నుంచో పూర్తి స్థాయి వినోదాత్మక సినిమా తీయాలని ఉండేది. మా సంస్థలో జంధ్యాల గారి డైరెక్షన్ లో ఓ సినిమా చేయాలని అనుకున్నాను.



## ఎవడ్రా వాడు.. డబ్బంటే లెక్కలేదు..

### అల్లు అర్జున్ పుష్ప 2 ది రూల్ ట్రైలర్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి వస్తోన్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ట్రైలర్ రానే వచ్చింది. పాట్నాలోని గాంధీ మైదాన్ పుష్ప ది రూల్ ట్రైలర్ లాంచ్ చేశారు. ఎవడ్రా వాడు.. డబ్బంటే లెక్కలేదు.. పవర్ అంటే భయం లేదు.. అంటూ జగపతి బాబు వాయిస్ ఓవర్‌తో మొదలైంది ట్రైలర్. పుష్ప.. పేరు చిన్నది.. కానీ సౌండ్ మాత్రం చాలా పెద్దది.. పుష్ప అంటే పేరు కాదు.. బ్రాండ్.. అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్.. పార్టీ ఉంది పుష్ప అంటూ ఫస్ట్ పార్టును మించిపోయే డైలాగ్స్‌తో సాగుతున్న ట్రైలర్ బాక్సాఫీస్ వద్ద పుష్పరాజ్ రికార్డుల మోత మోగించడం ఖాయమని చెప్పకనే చెబుతోంది. పుష్ప 2 ది రూల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## ఫినిషింగ్ టచ్.. రాంచరణ్ గేమ్ ఛేంజర్ ఫైనల్ షెడ్యూల్ ఇదే..!

గ్లోబల్ స్టార్ రాంచరణ్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఈ మూవీ 2025 జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా విడుదల చేసిన టీజర్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. తాజాగా ఫైనల్ షూట్ అప్‌డేట్ బయటకు వచ్చింది. గేమ్ ఛేంజర్ షూటింగ్ ఫైనల్ స్టేజ్‌కు చేరుకుంది. లేటెస్ట్ సమాచారం ప్రకారం గేమ్ ఛేంజర్ చివరి షెడ్యూల్ హైదరాబాద్‌లో రేపు షురూ కానుంది. సపోర్టింగ్ రోల్స్‌లో నటిస్తోన్న యాక్టర్లు ఈ షెడ్యూల్‌లో పాల్గొననున్నారట. ఈ షెడ్యూల్‌తో త్వరలోనే షూటింగ్ మొత్తం పూర్తి కానుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయని ఇన్‌సైడ్ టాక్. గేమ్ ఛేంజర్‌లో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిషిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నాడు. ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




## కేజీఎఫ్ బ్యానర్ నుంచి మరో క్రేజీ ప్రాజెక్ట్

### 'మహావతార్ : నరసింహ' ఫస్ట్ లుక్ రిలీజ్

కన్నడ ఇండస్ట్రీ టాప్ బ్యానర్ హెూంబాలే ఫిలింస్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసింది. ఇప్పటికే కేజీఎఫ్, కేజీఎఫ్ 2, కాంతార, సలార్ వంటి ప్యాన్ ఇండియా బ్లాక్ బస్టర్లు తీసిన ఈ నిర్మాణ సంస్థ రీసెంట్‌గా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో మూడు ప్రాజెక్ట్‌లను ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో ఒకటి సలార్ 2 ప్రాజెక్ట్ కాగా.. ఇంకా రెండు ప్రాజెక్ట్‌లను త్వరలో వెల్లడించనుంది. అయితే ఈ బ్యానర్ తాజాగా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది. కాంతారతో సూపర్ హిట్ అందుకున్న హెూంబాలే మరో మైథాలజీ మూవీని తెరకెక్కిస్తుంది. ఇందులో భాగంగానే అశ్విన్ కుమార్ దర్శకత్వంలో 'మహావతార్ : నరసింహ' అనే చిత్రాన్ని తాజాగా ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా.. ఉగ్ర నరసింహుని అవతారం గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ఈ మూవీలో నటించే నటీనటులకు సంబంధించి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు హెూంబాలే ప్రకటించింది. శిల్పా ధావన్, కుశాల్ దేశారు, చైతన్య దేశారు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. కన్నడతో పాటు, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ విడుదల కానుంది. సామ్ సీఎస్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు.

# మూడు గంటల్లోగా శ్రీవారి దర్శనం

-మొదటిపేజీ తరువాయి

శ్రీవాణి ట్రస్టు పేరు రద్దు చేస్తున్నట్టు తెలిపారు. అయితే ఆ పథకం కొనసాగుతుందని, ఆ నిధులను మాత్రం ప్రధాన ట్రస్టుకు తరలిస్తామని అన్నారు. సర్వదర్శనానికి వచ్చే భక్తులకు ఇకపై 2 నుంచి 3 గంటల్లోనే దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సహకారంతో సామాన్య భక్తులకు త్వరగా దర్శనం లభించేలా చూస్తామని వివరించారు. తిరుపతి ప్రజలకు ప్రతి నెల మొదటి మంగళవారం దర్శనానికి అవకాశం కల్పిస్తామని వివరించారు. టీటీడీలో పనిచేసే అన్యమతాలకు చెందిన ఉద్యోగులను ప్రభుత్వానికి బదిలీ చేస్తామని తెలిపారు. టీటీడీ ఉద్యోగులకు 10 శాతం బోనస్ ఇవ్వాలని నిర్ణయించామని బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమలలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని మరింత మెరుగుపరుస్తామని, లడ్డూ నాణ్యత మరింత పెంచాలని నిర్ణయించినట్టు తెలిపారు.



డంపింగ్ యార్డులోని చెత్తను మూడు నెలల్లో తొలగిస్తామని అన్నారు. తిరుపతిలోని శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ కు గరుడ వారధిగా పేరు మార్చామని బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమలలో ఇకపై రాజకీయాలు మాట్లాడకుండా చర్యలు చేపడతామని తెలిపారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడితే కేసులు పెడతామని స్పష్టం చేశారు. ప్రైవేటు బ్యాంకుల్లోని టీటీడీ నగదును ప్రభుత్వం బ్యాంకుల్లోకి బదిలీ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. ముఖ్యంగా, శారదా పీఠం లీజును రద్దు చేసి, స్థలాన్ని తిరిగి తీసుకుంటామని చెప్పారు. ముంతాజ్ హోటల్స్ కు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాల లీజును రద్దు చేస్తున్నట్టు బీఆర్ నాయుడు పేర్కొన్నారు. టూరిజం శాఖ ద్వారా ఇచ్చే దర్శన టికెట్లను రద్దు చేస్తున్నామని తెలిపారు. టూరిజం శాఖకు కేటాయించే 4 వేల టికెట్లను రద్దు చేస్తున్నామని అన్నారు. టూరిజం శాఖకు కేటాయించే టికెట్లలో అవకతవకలు జరిగాయని తెలిపారు. కాగా, టీటీడీ 2025 క్యాలెండర్ ను కూడా చైర్మన్ బీఆర్ నాయుడు నేడు ఆవిష్కరించారు.

# ఏపీలో హిట్లర్, గడాఫి కలిసి పాలన చేస్తున్నట్లు ఉంది

**నియంతలే కాలగర్భంలో కలిసిపోయారు.. మీరెంత**

**కూటమికి రోజా హెచ్చరిక**

**తప్పు చేయని తమ పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెడుతూ వేధిస్తున్నారు**

**తమ పార్టీ నేతలు, మహిళలను కించపరిచేలా కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు**



**అమరావతి :** రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టడం దారుణమని వైసీపీ నాయకులు ఆరోపించారు. చరిత్రలో నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని, మీరెంత అంటూ కూటమి నాయకులను హెచ్చరించారు.

వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు మానుకోవాలని, సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టిన ఐటీడీపీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి ఆర్కె రోజా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, తదితరులు సోమవారం తిరుపతి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రోజా మీడియాతో మాట్లాడారు.

పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళితే కనీస స్పందన లేదని విమర్శించారు. ఫిర్యాదు రిసిప్ట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. పోలీసు వ్యవస్థ కూటమికి సెల్యూట్ కొడుతుందని, మీ నెత్తి మీద ఉన్న టోపీ మీద ఉన్న ఆ మూడు సింహాలకి సెల్యూట్ కొట్టి న్యాయంగా పనిచేయాలని సూచించారు. పోలీసులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని, ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని వెల్లడించారు. తప్పులు చేసి తప్పించుకోవడంలో, వ్యక్తిత్వ హననంలో చంద్రబాబు సిద్ధహస్తుడని విమర్శించారు. వైసీపీ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులను చేయడానికి ఫేక్ ఐడీలు సృష్టించి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని అన్నారు. వైసీపీకి పోరాటాలు కొత్త కాదని , ప్రభుత్వం తప్పుడు విధానాలకు పాల్పడితే చరిత్రహీనులుగా మిగిలిపోతున్నారని విమర్శించారు. ఐదు నెలల కాలంలో సుమారు 7,200 మంది ట్రాఫికింగ్ జరిగిందని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ పాలన చూస్తుంటే హిట్లర్, గఢాపి పాలన గుర్తొస్తుందని ఆరోపించారు. "వైసీపీ అధినేత జగన్, ఆయన సతీమణి భారతిపై సోషల్ మీడియాలో నీచాతినీచంగా పోస్టులు పెడుతున్నారు. ఫిర్యాదు చేసేందుకు వస్తే ఫిర్యాదు స్వీకరించినట్లు రసీదు ఇవ్వటానికి పోలీసులు నానా హైరానా పడుతున్నారు. కూటమిలోని మూడు పార్టీలకు పోలీసులు సెల్యూట్ చేయవద్దు, మూడు సింహాలకు సెల్యూట్ కొట్టి న్యాయం చేయండి. ఏపీలో హిట్లర్, గడాఫి కలిసి పాలన చేస్తున్నట్లు పరిస్థితులు ఉన్నాయి. పెద్దపెద్ద నియంతలే కాలగర్భంలో కలిసిపోయారు. వైసీపీ హయాంలో ఐటీడీపీ నీచపు పోస్టులు పెట్టింది. ప్రస్తుతం ఏ తప్పూ చేయని వారిపై కేసులు పెడుతూ వేధిస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై పోలీసులు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో వేల మంది మహిళలు, యువతీయువకులు అదృశ్యమయ్యారని తప్పుడు ప్రచారం చేశారు. అసెంబ్లీ వేదికగా నిజనిజాలు బయటకు వచ్చాయి. 36 మందే అదృశ్యమైనట్లు అసెంబ్లీ సాక్షిగా హోంమంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. మరి మీ పాలనలో అదృశ్యమైన మహిళల ఆచూకీ కోసం ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటో ప్రజలకు వెల్లడించాలి. ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. తప్పు చేయని వారిపై కేసులు మోపుతూ వ్యక్తిత్వ హననానికి ఆయన పాల్పడుతున్నారు. వారు తప్పు చేస్తూ ఎదువారిపై నిందలు మోపే ప్రయత్నం చేస్తున్నారు. మహిళలపై సోషల్ మీడియా వేదికగా కొంతమంది నీచంగా పోస్టులు పెడుతున్నారు. మా పార్టీ నేతలనూ వారు వదిలిపెట్టడం లేదు. మేము ఫిర్యాదు చేసి కంప్లైట్ కాపీని అడిగితే పోలీసులు వందసార్లు ఆలోచించారు. ఒక్క కాపీ ఇచ్చేందుకు మీనమేషాలు లెక్కపెడుతూ ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వానికి కాదు.. మీ టోపీపై ఉన్న మూడు సింహాలకు సెల్యూట్ చేయండి" అంటూ మండిపడ్డారు.

# జగన్‌కు దూరమవుతున్న ఫ్యామిలీ, పొలిటికల్ ఫ్రెండ్స్

**కడప :** పవర్‌లో ఉన్నప్పుడు అంతా బానే ఉంటుంది. అందరూ దగ్గరి వాళ్లలాగే బిహేవ్ చేస్తుంటారు. పవర్‌పోతేనే తెలుస్తుంది. దగ్గరి వాళ్లు ఎవరు.? అవసరపూర్తి కోసం వచ్చినోళ్లు ఎవరని? వైసీపీ అధినేత జగన్‌కు ఇప్పుడు ఇదే సీన్ కనిపిస్తోందట. అధికారంలో ఉన్నప్పుడు దగ్గరగా ఉన్నవాళ్లంతా ఇప్పుడు ఎవరి దారి వాళ్లు చూసుకుంటున్నారు. ఫ్యాన్ గాలి పడటం లేదంటూ..సైకిల్ సవారీకి సై అంటున్నారు. పైకి పోతేపోనీ అంటున్న వైసీపీ అధినేత..లోలోపట మాత్రం ఇంత చేస్తే ఇలా హ్యాండిస్తారా అంటూ మధన పడుతున్నారట. జగన్ వెంట నడుస్తాం. రాజన్న రాజ్యమే లక్ష్యమని చెప్పుకున్న వాళ్లంతా ఒక్కొక్కరిగా జంపింగ్ బాట పడుతున్నారు. పవర్‌లో ఉన్నప్పుడు జగన్‌కు దగ్గరి వాళ్లమని చెప్పుకున్న నేతలు హ్యాండిస్తున్నారు. షర్మిల నుంచి మొదలు ఇప్పుడు బాలినేని వరకు..మోపిదేవి నుంచి జగన్ క్లాస్‌మెట్ రాజీవ్ కృష్ణ వరకు అందరూ తమ దారి తాము చూసుకుంటున్నారు. వరుస పెట్టి ఫ్యామిలీ ఫ్రెండ్స్, పొలిటికల్ ఫ్రెండ్స్ జగన్‌కు దూరమవుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే చిన్ననాటి క్లాస్‌మెట్ కూడా జగన్‌కు బై బై చెప్పి పసుపు కండువా కప్పేసుకున్నారు. కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే పెండ్యాల కృష్ణబాబు అల్లుడు, జగన్ స్నేహితుడు, క్లాస్ మెట్ అయిన రాజీవ్ కృష్ణ పార్టీని వదిలివెళ్లిపోయారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ సలహాదారుగా, అధికార ప్రతినిధిగా వ్యవహరించిన రాజీవ్ కృష్ణ..టీడీపీ గూటికి చేరిపోయారు. దీంతో జంపింగుల వ్యవహారంపై మరోసారి చర్చ మొదలైంది.తల్లి ప్రత్యక్షంగా జగన్‌కు దగ్గరగా లేరని చెప్పుకుంటున్నారు వైసీసీ నేతలు. ఇక చెల్లి ప్రధాన ప్రత్యర్థిగా మారిన పరిస్థితి కనిపిస్తూనే ఉంది. బాలినేని, మోపిదేవి వెంకటరమణ, ఆళ్లనాని ఇలా అయిన వాళ్లు కూడా పార్టీని వీడి వెళ్లిపోయారు. వైఎస్సార్ స్నేహితులు, సహచరులు, సన్నిహితులు వంటి వారు జగన్ దరిదాపుల్లో కూడా లేరని అంటున్నారు. రాజ్యసభ సభ్యులైన మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీలు పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి వైసీపీని వీడారు.ఇక మాజీమంత్రులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, ఆళ్ల నాని, మాజీ ఎమ్మెల్యేలు కిలారు



రోశయ్య, మద్దాల గిరి, పెండెం దొరబాబు, మహిళా కమిషన్ మాజీ చైర్మన్ వాసిరెడ్డి పద్మ జగన్‌కు హ్యాండిచ్చారు. వీళ్లలో ఎక్కువ మంది జగన్ పార్టీ పెట్టినప్పటి నుంచి వెంట నడిచిన నేతలు. అయితే అన్ని జిల్లాల్లో ఒక ఎత్తు అయితే ఉభయ గోదావరి జిల్లాల్లో అయితే వైసీపీకి చెప్పుకోదగ్గ నాయకులే లేకుండా పోయారట. భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కొన్నాళ్లుగా పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. ఎన్నికల్లో ఓడిన తర్వాత అసలు బయటకు రాని గ్రంధి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీకి దెబ్బ మీద దెబ్బ తగులుతున్నాయి. గోదావరి జిల్లాల్లో ఫ్యాన్ పార్టీకి ప్రతికూల పరిస్థితులే కనిపిస్తున్నాయి. గత ఐదేళ్లు పదవులు అనుభవించిన వారు ప్రతిపక్షంలో ఉండలేమంటూ సైడైపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉభయ గోదావరి జిల్లాలను కూటమి క్లీన్ స్వీప్ చేయడంతో..వైసీపీ ముఖ్య నేతలు కొందరు సైలెంట్ అయిపోయారు. ఇంకొందరు అయితే టీడీపీ లేకపోతే జనసేనలోకి వెళ్లిపోతున్నారు. జడ్పీ ఛైర్మన్‌లు, మున్సిపల్ ఛైర్మన్లు.. ఇలా అందరిది కూటమి బాటే అయిపోయింది.గోదావరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి వైసీపీలో వివిధ స్థాయిల్లో పని చేసిన నేతలు టీడీపీ, జనసేన, బీజేపీల్లో చేరడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. కొవ్వూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో కింగ్ మేకర్‌గా వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యే దివంగత పెండ్యాల కృష్ణబాబు అల్లుడైన ఎస్.రాజీవ్ కృష్ణ టీడీపీలో చేరడంతో ఇక వైసీపీ పరిస్థితి ఏంటనేది చర్చనీయాంశమైంది. ఆయనతో పాటు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు పార్టీ మారడంతో కార్యకర్తలు కూటమి వైపే చూస్తున్నారుమాజీ ఎంపీలు, సిట్టింగ్ ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు జడ్పీ, మున్సిపల్ చైర్మన్లు.. ఇలా ఒకరేంటి వరుసగా వైసీపీని వీడుతున్న నేతల సంఖ్య చాంతాడులా పెరిగిపోతూనే ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత నైరాశ్యంలో కూరుకుపోయిన పార్టీలో జోష్ నింపాల్సిన నేతలు పూర్తిగా డీలా పడిపోతున్నారా అన్న అనుమానం వ్యక్తమవుతోంది. వరుసగా నేతల వలసలను పరిశీలిస్తే నియోజకవర్గాల్లో వైసీపీని నడిపించే నాయకులు ఎవరన్న దానిపై చర్చ జరుగుతోంది. వలసలను ఆపలేక జగన్ చేతులు ఎత్తేశారా.. అధికారం లేనప్పుడు ఇదంతా కామన్ అని లైట్ తీసుకుంటున్నారా అన్నది ఆసక్తికరంగా మారింది.

## ఇదేం పద్ధతి..

-మొదటిపేజీ తరువాయి

తప్పుడు నివేదికలు ఇచ్చే పద్ధతులను అధికారులు వెంటనే మానుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీకి తప్పుడు రిపోర్టులు ఇచ్చిన అధికారులపై యాక్షన్ తీసుకుంటే... మిగిలిన అధికారులు సెట్ అవుతారని చెప్పారు. జగనన్న కాలనీలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని అన్నారు.

ఈ నేపథ్యంలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... జగనన్న కాలనీలపై విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారని తెలిపారు. జగనన్న కాలనీలపై శాఖాపరమైన విచారణతో పాటు విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని చెప్పారు.

**విజిలెన్స్ విచారణ కొనసాగుతుంది: మంత్రి కొలుసు పార్థ సారథి**

జగనన్న హౌసింగ్ ఇళ్లల్లో పూర్తి విచారణ చేయాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారని మంత్రి కొలుసు పార్థ సారథి తెలిపారు.జగనన్న కాలనీల్లో డిపార్ట్‌మెంట్..విజిలెన్స్ విచారణ కొనసాగుతుందని చెప్పారు. అవసరమైతే సభ్యులు సూచనలు ఇస్తే కాంట్రాక్టర్లను మార్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

**ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగడం లేదు: ఎమ్మెల్యే గనబాబు**

హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగడం లేదని ఎమ్మెల్యే గనబాబు అన్నారు. లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. హౌసింగ్ ఇళ్లా నిర్మాణాలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

**అధ్వాన్నంగా జగనన్న కాలనీల నిర్మాణాలు: ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి**

జగనన్న కాలనీల నిర్మాణాలు అధ్వాన్నంగా ఉన్నాయని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి చెప్పారు. చిన్న వర్షాలకు ఇల్లు కూలిపోయేలా ఉన్నాయని తెలిపారు.జగనన్న కాలనీల్లో కాంట్రాక్టర్లు భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కోట్లాది రూపాయల ప్రజాధనం కాంట్రాక్టర్లు దండుకున్నారని మండిపడ్డారు.

## వైసీపీ ప్రభుత్వ పాలనలో చాలా లోపాలున్నాయి

-మొదటిపేజీ తరువాయి



కొనసాగిస్తారా లేదా అని వైసీపీ ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ప్రశ్నించారు. సభ్యుల ప్రశ్నలకు మంత్రి అనిత సమాధానం ఇస్తూ వైసీపీ ప్రభుత్వ పాలనలో చాలా లోపాలున్నాయని మంత్రి అనిత తెలిపారు. దిశ చట్టం లేదు. నిర్భయ చట్టం ఉంది. నిర్భయ కింద వైసీపీ ప్రభుత్వంలో కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చిన అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబ్ ఎందుకు నిర్మించలేదని వైసీపీ సభ్యులు నిలదీశారు. గంజాయి వినియోగం పెరగడంతో రాష్ట్రంలో నేరాలు పెరిగాయని మంత్రి అనిత వివరించారు. అయితే హోం మంత్రి అనిత వ్యాఖ్యలను వైసీపీ సభ్యులు అడ్డుకున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఫెయిల్ అయిందంటూ వైసీపీ నినాదాలు చేసింది. లా అండ్ ఆర్డర్ ఫెయిల్ కారణంతోనే నీలాంటి వారు సభకు వస్తున్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను ఉద్దేశించి మంత్రి అనిత అన్నారు. తన సమాధానం వినటానికి దమ్ము, ధైర్యం కావాలని మంత్రి అనిత అన్నారు. మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. తర్వాత ప్రశ్నకు వైసీపీ సభ్యులు సభలోకి వచ్చారు.

## వారిని కోల్పోవడం చాలా బాధాకరం..



-మొదటిపేజీ తరువాయి

హిందూ బాలికలు అపహరణకు గురవడంతో మైనారిటీలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తాజాగా పాకిస్థాన్‌లోని సింధ్‌లో ఇంటికి తిరిగి వెళ్తున్న ఓ హిందూ బాలికను దుండగులు అపహరించుకుపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఆమె జాడ తెలియడం లేదు. హిందువులు, ఇతర మైనారిటీలు పాకిస్థాన్ జనాభాలో కేవలం 3.5 శాతం మంది మాత్రమే ఉన్నారు. ఈ మైనారిటీలంతా మెజారిటీ ముస్లింల చేతుల్లో మత హింసకు గురవుతున్నారు. బలవంతపు మతమార్పిడులను నిరోధించేందుకు ఉద్దేశించిన బిల్లును గత ఏడాది అక్టోబరులో పార్లమెంటరీ ప్యానెల్ తిరస్కరించింది. పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్, హైదరాబాద్ పట్టణంలో ఇటీవల ఓ హిందూ బాలిక చంద్ర మహరాజ్‌ను కొందరు దుండగులు అపహరించారు. బాధితురాలి తల్లిదండ్రులు చెబుతున్నదాని ప్రకారం, చంద్రను ఫతే చౌక్ ప్రాంతంలో కిడ్నాప్ చేశారు. ఆమె ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో ఈ దారుణం జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఆమె జాడ ఇంకా తెలియడం లేదు. కొద్ది రోజుల క్రితం ముగ్గురు హిందూ మహిళలను కిడ్నాప్ చేసి, బలవంతంగా ఇస్లాంలోకి మార్చినట్లు వార్తలు వచ్చాయి. దీంతో మైనారిటీ హిందువులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఏడు బిల్లులకు ఆమోదముద్ర వేసిన ఏపీ అసెంబ్లీ



**అమరావతి :** ఏడు కీలక బిల్లులకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఏపీ మున్సిపల్ సవరణ బిల్లు – 2024, ఏపీ పంచాయతీరాజ్ సవరణ బిల్లు – 2024, హెల్త్ యూనివర్శిటీ సవరణ బిల్లు – 2024, ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లు – 2024, ఆయుర్వేదిక్ హోమియోపతి మెడికల్ ప్రాక్టిషనర్స్ చట్ట సవరణ, ఏపీ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ బిల్లు – 2024లను అసెంబ్లీ ఆమోదించింది. ఏపీ సహకార సంఘం సవరణ బిల్లు – 2024, ఎంత మంది పిల్లలు ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించేలా నిబంధనలు మారుస్తూ తీసుకొచ్చిన బిల్లులకు ఆమోదం తెలిపింది. అనంతరం అసెంబ్లీ సమావేశాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు రేపటికి వాయిదా వేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.